నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com



హైదరాబాద్ శుక్రవారం 30-10-2020 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-2020 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :27 సంచిక:75 పేజీలు: 4 వెల: రూ.1/-

దేశ ప్రజలందరికీ కరోనా వ్యాక్సిన్

తొలుత కరోనా వారియర్స్‌కు అందిస్తాం ప్రకటించిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,అక్టోబర్29(ఆర్ఎన్ఎ): కరోనా వ్యాక్సిన్ అందుబాటులోకి రాగానే.. ప్రతి ఒక్కరికీ వ్యాక్సిన్‌ను అందిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. ఏ ఒక్క వ్యక్తినీ విడిచిపెట్టకుండా, అందరికీ వ్యాక్సిన్ అందుబాటులోకి తేస్తామని ప్రకటించారు. ఇటీవల బీహార్ మ్యేనిఫెస్టోలో ప్రకటించిన సందర్భంగా విమర్శలు వచ్చాయి. దీంతో ప్రధాని మరోమారు వివరణ ఇచ్చేప్రయత్నం చేస్తున్నారు. ఓ జాతీయ ఛానల్‌కిచ్చిన ఇంటర్వ్యూలో మోదీ పై వ్యాఖ్యలు చేశారు. ఎన్డీయే తిరిగి అధికారంలోకి వస్తే బిహార్ ప్రజలందరికీ ఉచితంగా వ్యాక్సిన్ అందిస్తామని బీజేపీ హామీ ఇచ్చింది.

ఈ హామీపై ప్రతిపక్షాలు భగ్గుమన్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ ప్రకటనకు ప్రాధాన్యం లభించింది. వ్యాక్సిన్ అందుబాటులోకి రాగానే... ప్రతి ఒక్కరికీ వ్యాక్సిన్ అందిస్తాం. ఎవర్నీ మరిచిపోం అని హామీ ఇస్తున్నా అని మోదీ ప్రకటించారు. అయితే మొదట్లో మాత్రం కోవిడ్ వారియర్స్ పైనే సహజంగా దృష్టి సారిస్తామని స్పష్టం చేశారు. పంపిణీ విషయంలో 'జాతీయ నిపుణుల బృందం' ఏర్పాటైందని, వారు ఓ ప్రాధమ్యాన్ని నిర్దేశిస్తారని ఆయన తెలిపారు. వ్యాక్సిన్ ను నిల్వచేయడానికి 28,000 కోల్డ్ చైన్ పాయింట్లను ఏర్పాటు చేస్తున్నామని, దేశంలోని చివరి మూలల్లో ఉన్న వారికి కూడా వ్యాక్సిన్ అందేలా ఏర్పాట్లు చేస్తున్నామని మోదీ పేర్కొన్నారు. కరోనా వ్యాక్సిన్ అందుబాటులోకి రాగానే.. ప్రతి ఒక్కరికీ వ్యాక్సిన్‌ను అందిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. ఏ ఒక్క వ్యక్తినీ విడిచిపెట్టకుండా, అందరికీ వ్యాక్సిన్ అందుబాటులోకి తేస్తామని ప్రకటించారు. ఈ విషయంలో రాష్ట్ర స్థాయిలో, జిల్లా, మండల స్థాయిల్లో అంకిత భావంతో ఉన్న కార్యకర్తల బృందం ఉందని, పారదర్శకంగా, జవాబుదారీతనంతో వారు ఆ పనిని నిర్వర్తిస్తారని అన్నారు. వ్యాక్సిన్ పంపిణీ విషయంలో నిపుణుల బృందం అధికారులకు తగిన సూచనలు ఇస్తుందని, ప్రతి వ్యక్తికీ అందేలా వ్యూహం రచించడంలో అధికారులకు ఈ బృందం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని మోదీ తెలిపారు. అయితే మొదట్లో మాత్రం కోవిడ్ వారియర్స్ పైనే సహజంగా దృష్టి సారిస్తామని స్పష్టం చేశారు. పంపిణీ విషయంలో 'జాతీయ నిపుణుల బృందం' ఏర్పాటైందని, వారు ఓ ప్రాధమ్యాన్ని నిర్దేశిస్తారని ఆయన తెలిపారు.

ఎమ్మెల్సీగా కవిత ప్రమాణం

అభినందనలు తెలిపిన నేతలు

హైదరాబాద్,అక్టోబర్29(ఆర్ఎన్ఎ): నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎన్నికైన కల్వకుంట్ల కవిత గురువారం

ఎమ్మెల్సీగా గురువారం కవితతో ప్రమాణం చేయించిన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి. చిత్రంలో మంత్రి వేముల ప్రశాంత రెడ్డి, అసెంబ్లీ కార్యదర్శి నర్సింహాచారులు ఉన్నారు.

మధ్యాహ్నం ప్రమాణం స్వీకారం చేశారు. శాసనసమండలి దర్బార్ హాల్‌లో మధ్యాహ్నం 12.45 గంటలకు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి.. ఆమె చేత ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవితకు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డితో పాటు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, నిజామాబాద్ జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 9న జరిగిన నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో 88 శాతం ఓట్లతో కవిత ఘన విజయం సాధించారు. బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులకు కనీసం డిపాజిట్లు కూడా దక్కలేదు. కవిత 2014 నుంచి 2019 వరకు నిజామాబాద్ ఎంపీగా పనిచేశారు. తెలంగాణ జాగృతి సంస్థను ఏర్పాటుచేసి బతుకమ్మ పండుగ, తెలంగాణ సంస్కృతిని విశ్వవ్యాప్తం చేశారు.

రైతువేదికలకు ముహూర్తం ఖరారు

31న కొడకండ్లో ప్రారంభించనున్న సిఎం కెసిఆర్

హైదరాబాద్,అక్టోబర్29(ఆర్ఎన్ఎ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు వేదికల ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలో ఈనెల 31న మధ్యాహ్నం 12.30గంటలకు ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు వేదికను ప్రారంభించనున్నారు. ఈసందర్భంగా రైతులు, ప్రజలను ఉద్దేశించి సీఎం ప్రసంగిస్తారు. రైతు వేదిక ఏర్పాటు ఉద్దేశం, ఆవశ్యకత, వాటి ద్వారా జరిగే కార్యకలాపాలను సీఎం వివరిస్తారు. అంనతరం రైతు వేదిక సమీపంలోని పల్లె ప్రకృతి వనాన్ని కూడా సీఎం సందర్శించనున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన రైతుబంధు పథకం జిల్లా, మండల, గ్రామ కమిటీలను ఈ సమావేశానికి ఆహ్వానించారు. వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, రైతుబంధు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. జనగామ జిల్లాలో రైతు వేదికను ముఖ్యమంత్రి ప్రారంభించేలా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేసిన ప్రయత్నాలు సఫలీకృతం అయ్యాయి. రైతులంతా ఒకే చోట చేరి వ్యవసాయం, సాగు చేసే పంటలపై చర్చించుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికలను నిర్మిస్తోంది. ఆన్‌లైన్‌లో సీఎం కేసీఆర్ నేరుగా రైతులతో మాట్లాడేలా.. రాష్ట్రవ్యాప్తంగా రూ.573 కోట్లతో 2,604 వేదికలను నిర్మిస్తున్నారు. సమావేశాలు, చర్చలు నిర్వహించడంతోపాటు గోడౌన్‌గా ఈ వేదికలను ఉపయోగించనున్నారు. ప్రతి ఐదువేల ఎకరాలను ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేసి.. 2,604 క్లస్టర్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. ఇప్పటికే నిధులను కూడా కేటాయించింది. పలు చోట్ల వేదిక నిర్మాణాలు పూర్తి కావచ్చాయి. మరికొన్ని చోట్ల శరవేగంగా పనులు సాగుతున్నాయి. దసరా నాటికే వీటిని పూర్తి చేయాలని భావించారు. అయితే వరదల కారణంగా కొంత ఆలస్యం అయ్యింది. అయినా తిరిగి 31న ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

చరిత్రలో నేటినిజం

కం॥ విదుడై పాలనలో కో
విదుడై ఘనతాజ కీయ విన్యాసములో
పదునైన భావకుండై
ముదితాత్ముండై వెలసె ప్రమోదు మహారాజన్॥

(అక్టోబర్ 30 ప్రమోద్ మహాజన్ జయంతి..)

-రాధశ్రీ

సెల్: 9494481210

వరదసాయంలో కార్పొరేటర్ల పక్షపాతం

జవహర్ నగర్‌లో మహిళల ఆందోళన

కూకట్‌పల్లిలో ఇరువర్గాల ఘర్షణ

హైదరాబాద్,అక్టోబర్29(ఆర్ఎన్ఎ): జవహర్‌నగర్ మున్సిపల్ కార్యాలయం వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. వరద బాధితుల సహాయం అందరికీ అందడం లేదని బాధితుల ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్యాలయం వద్దకు బాధితులు భారీగా చేరుకున్నారు. ఓట్లు వేయలేదని కార్పొరేటర్లు డబ్బులు ఇవ్వడం లేదని మహిళలు వాపోతున్నారు. అధికారులు స్పందించి న్యాయం చేయాలంటూ బాధితుల నిరసన వ్యక్తం చేశారు. ఇదిలావుంటే నగరంలోని కూకట్‌పల్లి దాయారుగూడలో రెండు వర్గాల మధ్య రాళ్ల దాడి జరిగింది. బాధితులకు వరద పరిహారం అందించే విషయంలో అన్యాయం చేస్తున్నారని స్థానిక బీజేపీ నాయకులు ఆరోపిస్తూ బుధవారం ధర్నా నిర్వహించారు. అయితే అర్ధరాత్రి సమయంలో బీజేపీ నాయకులు, స్థానికులపై గుర్తు తెలియని దుండగులు బీరు సీసాలు, రాళ్లతో దాడి చేశారు. టీఆర్ఎస్ నాయకులే దాడి చేయించారని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. వరద బాధితులకు నష్టపరిహారం అందించే విషయంలో హైదరాబాద్‌లో పలుచోట్ల వివాదాస్పదంగా మారుతోంది. బాధితులకు పరిహారం ఇవ్వాల్సింది పోయి.. అధికారపార్టీకి సంబంధించిన కార్యకర్తలకు డబ్బులు పంచుతున్నారంటూ గత కొద్ది రోజులుగా ఆరోపణలు వస్తున్నాయి. అందులో భాగంగా కూకట్‌పల్లి దాయారుగూడలో రెండు వర్గాల మధ్య జరిగిన దాడి సంచలనం రేకెత్తిస్తోంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కూతురు ఆత్మహత్యతో రగిలిపోయిన తల్లి

అల్లుడిని కత్తితో పొడిచి చంపిన అత్త

హైదరాబాద్,అక్టోబర్29(ఆర్ఎన్ఎ): నగరంలోని రామంతాపూర్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. అల్లుడిని అత్త కత్తితో పొడిచి చంపింది. తన బిడ్డ ఆత్మహత్యకు ప్రతీకారంగా అల్లుడిని హత్య చేసింది. వివరాల్లోకి వెళ్తే.. రామంతాపూర్‌కు చెందిన నవీన్‌కు మీర్‌పేటకు చెందిన ఓ యువతితో వివాహమైంది. పెళ్లి అయిన నెలకే నవీన్ భార్య ఆత్మహత్య చేసుకుంది. భార్య ఆత్మహత్య కేసులో నవీన్ జైలుకు వెళ్లాడు. ఇటీవలే నవీన్ జైలు నుంచి విడుదల అయ్యాడు. విషయం తెలుసుకున్న అత్త అనిత తన ఇంటికి వచ్చి అల్లుడిపై కత్తితో దాడి చేసి చంపింది. నవీన్ మరో అమ్మాయితో వివాహేతర సంబంధం కొనసాగించడం వల్లే తన కూతురు ఆత్మహత్య చేసుకుంనే కోపంతోనే అనిత అల్లుడిని చంపేసిందని అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ జరుపుతున్నారు.

గుజరాత్ మాజీ సిఎం కేశూభాయ్ మృతి

గాంధీనగర్,అక్టోబర్29(ఆర్ఎన్ఎ): గుజరాత్ మాజీ సీఎం కేశూభాయ్ పటేల్ గురువారం కన్నుమూశారు. ఆయన వయసు 92 ఏళ్లు. గత నెలలో ఆయన కోవిడ్ పరీక్షలో పాజిటివ్‌గా తేలారు. తెల్లవారు జామున శ్వాసతీసుకోవడంలో ఇబ్బందిపడ్డ ఆయన్ను.. హాస్పిటల్‌కు తరలించారు. అయితే కేశూభాయ్ మృతిచెందినట్లు హాస్పిటల్ డాక్టర్లు ద్రువీకరించారు. సెప్టెంబర్‌లో ఆయన అటెండెంట్‌కు కరోనా సోకడంతో.. కేశూభాయ్ కూడా వైరస్ పరీక్ష చేయించుకున్నారు. 1995లో, ఆ తర్వాత 1998 నుంచి 2001 వరకు గుజరాత్ సీఎంగా కేశూభాయ్ చేశారు. ఆయన అసెంబ్లీకి ఆరుసార్లు ఎన్నికయ్యారు. 2012లో బీజేపీని వీడిన ఆయన.. స్వంతంగా గుజరాత్ పరివర్తన్ పార్టీని స్థాపించారు. 2012 అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ ఘోర పరాభావాన్ని చవిచూసింది. అయితే మళ్లీ 2014లో ఆ పార్టీ బీజేపీలో చేరింది. జునాఘడ్ జిల్లాలోని విసావాదర్ పట్టణంలో కేశూభాయ్ 1928లో జన్మిం చారు. 1945లో ఆయన ఆర్ఎస్ఎస్‌లో చేరారు. జన్ సంఘ్‌లో కార్యకర్త ద్వారా రాజకీయ కెరీర్‌ను ప్రారంభించారు. కేశూభాయ్ సిఎంగా ఉన్న సమయంలోనే ఆయనను తప్పించిన బిజెపి మోడీని గుజరాత్ సిఎంగా పంపింది. ఆ తరవాత ఆయన మళ్లీ బిజెపిలో ఎలాంటి ఉన్నతపదవులు చేపట్టలేదు.

దేశానికి ట్రెండ్ సెట్టర్‌గా ధరణి పోర్టల్

కోటి 45 లక్షల 58 వేల ఎకరాల భూముల నమోదు
ఎక్కడి నుంచయినా వివరాలు చూసుకునే వీలు
ధరణి ద్వారా పారదర్శక లావాదేవీలు
ఎవరికీ పైసా లంచం ఇవ్వాల్సిన పనిలేదు
సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుగా 570 ఎమ్మార్వో ఆఫీసులు
-ధరణి పోర్టల్ ప్రారంభం సందర్భంగా సిఎం కెసిఆర్ వివరణ

మేడ్చల్,అక్టోబర్29(ఆర్ఎన్ఎ): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ధరణి పోర్టల్ భారతదేశానికి ట్రెండ్ సెట్టర్ అని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు స్పష్టం చేశారు. మేడ్చెల్ జిల్లా మూడు చింతల పల్లిలో ధరణి పోర్టల్ ప్రారంభించిన అనంతరం సీఎం కేసీఆర్ ప్రసంగించారు. గత పాలకులు రెవెన్యూ పట్టాలు, భూ విధానాలకు శ్రీకారం చుట్టారు. కొన్ని ఫలితాలు ఇచ్చాయి. కొన్ని వికటించాయి. కొన్ని ప్రజలకు లాభం కలిగించాయి. ఇబ్బందులు కలిగించాయి. వాటన్నింటికీ శాశ్వత నివారణ కావాలని, తెలంగాణ రైతాంగం ఎలాంటి అటుపోట్లకు గురికావొద్దనే ఉద్దేశంతోనే కొత్త రెవెన్యూ చట్టం కోసం నిర్ణయం తీసుకున్నట్లు కెసిఆర్ తెలిపారు. తెలంగాణ తీసుకుని వచ్చిన ఈ పోర్టల్‌పై ఇప్పటికే అనేక రాష్ట్రాలు ఆరా తీస్తున్నాయని అన్నారు. ఇకపోతే ఒక తప్పు జరిగితే అనేక తరాలు ఇబ్బంది పడుతాయి. తప్పటడుగులు లేకుండా సరైన పంథాలో ముందుకెళ్లాలని కఠినమైన నిర్ణయం తీసుకున్నాం అని సీఎం కేసీఆర్ తెలిపారు. ఒకప్పుడు ప్రజల బతుకంతా భూమి చుట్టూ ఉండేదని, అందుకే భూమికి ప్రాధాన్యత ఉండేది కాదన్నారు. కానీ క్రమపద్ధతిలో, నిర్ణీత పద్ధతిలో వ్యవసాయం చేయడం నేర్చుకున్న తర్వాత భూమికి విలువ పెరిగిందన్నారు. ఒకప్పుడు భూమి ఉత్పత్తి సాధనం మాత్రమే. సాగువిధానంలో అధునాతన మార్పులు వచ్చి ఆస్తిగా మారింది. రైతుల భూములకు సంపూర్ణ రక్షణ ఉండాలని ధరణి పోర్టల్ రూపకల్పన చేశామని, కోటి 45 లక్షల 58 వేల ఎకరాల భూముల వివరాలు ధరణి పోర్టల్‌లో ఉన్నాయన్నారు. విదేశాల్లో ఉన్న వాళ్లు కూడా వారి భూముల వివరాలు ఈ పోర్టల్ ద్వారా చూసుకోవచ్చన్నారు. ధరణి పోర్టల్‌తో అక్రమ రిజిస్ట్రేషన్లకు తావు ఉండదు. తప్పు చేసే అధికారం నాకులేదు. ఒక తప్పు జరిగితే భవిష్యత్ తరాలు ఇబ్బందులు పడతాయి. తప్పటడుగులు లేకుండా కఠినంగా నిర్ణయాలు తీసుకున్నాం. మీ-సేవ, ధరణి పోర్టల్, వ్యక్తిగతంగా కార్యాలయానికి వెళ్లి భూముల రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చు. ధరణి పోర్టల్ నమూనా పత్రాలు కూడా అందుబాటులో ఉన్నాయి. నమూనా పత్రాల ఆధారంగా ఎవరికి వారే రిజిస్ట్రేషన్ పక్రియ చేసుకోవచ్చని సీఎం కెసిఆర్ వివరించారు. ఈ కార్యక్రమంతో మూడుచింతలపల్లికి ప్రత్యేకమైన గౌరవం దక్కిందని సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ ముద్దుబిడ్డ వీరారెడ్డి 1969లో రాష్ట్రం కోసం పోరాటం చేసిన వారిలో అగ్రణ్యులని గుర్తు చేశారు. ఆ మహనీయుడు పుట్టిన గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించాలని భావించి ఇక్కడ ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ రాష్ట్రం కావాలని పోరాడి జైలుపాలైన వ్యక్తుల్లో వీరారెడ్డి ఒకరని కేసీఆర్ వివరించారు. అందుకే ఆయన విగ్రహానికి నివాళి అర్పించి ఈ మహత్తర కార్యక్రమాన్ని ఇక్కడి నుంచి ప్రారంభించామని అన్నారు. భూ సమస్య రైతులకు తలనొప్పిగా మారిందని సీఎం కేసీఆర్ అన్నారు. వీఆర్‌వోల వల్ల రెవెన్యూ వ్యవస్థకు చెడ్డ పేరు వస్తుందని చెప్పాను. అందులో భాగంగానే రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో విప్లవాత్మకమైన సంస్కరణలు తెచ్చేందుకు ఉద్యోగులు సహకరించారని సీఎం తెలిపారు. ఒక పెద్ద విప్లవం, సంస్కరణ వచ్చినప్పుడు.. బాలారిష్టాలు ఉంటాయి. సమస్యలు, చిక్కులు ఎదురవుతాయి. వీటన్నింటినీ తట్టుకుని ముందుకెళ్లాలి. కొందరు నెగిటివ్ కోణంలో చూపించే ఆస్కారం ఉంటుంది.. దానికి ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కూడా సీఎం అన్నారు. ఈ పోర్టల్ పూర్తి పారదర్శకంగా ఉంటుంది. ఒక కోటి 45 లక్షల 58 వేల ఎకరాల భూములు ఈ పోర్టల్‌లో దర్శనమిస్తున్నాయి. ఈ భూముల వివరాలు విదేశాల్లో ఉన్న వారు ఎవరైనా చూసుకోవచ్చు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలంగాణ వాసులు చూసుకోవచ్చు. ఒక్క క్లిక్‌తో భూముల వివరాలు బయట పడుతాయి. పారదర్శకంగా పూర్తిస్థాయిలో ఈ పోర్టల్ నిర్వహణ ఉంటుంది. ఇక నుంచి భూములను గోల్‌మాల్ చేసే ఆస్కారం లేదన్నారు. దేవాదాయ, వక్ఫ్, ఫారెస్టు భూములను ఎవరికీ పడితే వారికి రిజిస్ట్రేషన్లు చేశారు. అది మనందరికీ తెలుసు. ఈ రోజు నుంచి ఎట్టి పరిస్థితుల్లో అక్రమ రిజిస్ట్రేషన్లు జరగవు అని స్పష్టం చేశారు. అన్ని భూములు ఆటోలాక్‌లో ఉంటాయి. ఎమ్మార్వో, జిల్లా కలెక్టర్ ఓపెన్ చేద్దామన్న అవి ఓపెన్ కావు అని కేసీఆర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి, సిఎన్ సోమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ధరణి పోర్టల్ ప్రారంభంతో రాష్ట్రంలోని 570 ఎమ్మార్వో కార్యాలయాన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుగా మారాయని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. గతంలో మ్యుటేషన్ కోసం కాళ్లు అరిగేలా అధికారుల చుట్టూ తిరిగేవాళ్లం. కార్యాలయాల చుట్టు తిరిగే కర్మ ఇకపై ఉండదు. రిజిస్ట్రేషన్ల కోసం పైరవీ చేసే అవకాశం ఉండదు. రైతులకు ఇష్టమున్న రోజు స్లాట్ బుక్ చేసుకోవచ్చని అన్నారు. మూడేండ్ల కింద ధరణి పోర్టల్ పక్రియను మొదలుపెట్టినప్పుడు ఇది సాధ్యమైతదా? అని అనుకున్నారు. అందరూ ఇబ్బందిపడ్డారు. సీఎన్, సీఎంవో కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు మూడేళ్లు శ్రమించి ధరణి పోర్టల్‌ను రూపకల్పన చేశారు. దాదాపు 150 నుంచి 200 సమావేశాలు నిర్వహించాం. భూరికార్డుల ప్రక్షాళన చేశాం. ఆ తర్వాత మధ్యంతర ఎన్నికలకు పోయాం. మళ్లీ ఎన్నికల తర్వాత ఆ కార్యక్రమాన్ని పట్టువదలని విక్రమార్కుడిలా దాన్ని కొనసాగించాం అని తెలిపారు. కరోనా వల్ల ఆరేడు నెలలు ఈ పోర్టల్ ఆలస్యమైంది అని సీఎం కేసీఆర్ చెప్పారు.

మేడ్చెల్ మల్కాజ్‌గిరి జిల్లా మూడు చింతలపల్లిలో ధరణి పోర్టల్ ప్రారంభించిన సిఎం కెసిఆర్

భూరికార్డుల ప్రక్రియకు శ్రీకారం

అక్రమ రిజిస్ట్రేషన్లకు ఆస్కారం లేదు
పాత ఛార్జీల మేరకే రిజిస్ట్రేషన్ ధరలు
ధరలను సవరించే విచక్షణ అధికారులకు లేదు
ధరణి పోర్టల్ ప్రారంభోత్సవంలో సిం కెసిఆర్ స్పష్టీకరణ

మేడ్చల్,అక్టోబర్29(ఆర్ఎన్ఎ): ధరణి పోర్టల్ ప్రారంభంతో భూ రికార్డుల నిర్వహణ పక్రియ నేటితో ప్రారంభమైందని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. భూ రిజిస్ట్రేషన్ల విషయంలో పాత రిజిస్ట్రేషన్ ఛార్జీలే వర్తిస్తాయని ఆయన తేల్చిచెప్పారు. ప్రభుత్వ అధికారిక లెక్కల ప్రకారమే ఛార్జీలు వసూలు చేస్తారని, ఇందులో ఎవరికి కూడా విచక్షణాధికారాలు ఉండవన్నారు. ఎక్కువతక్కువ ఛార్జీల ప్రస్తావనే ఉండదన్నారు. అలాగే రిజిస్ట్రేషన్ ఛార్జీల్లో ఒక్క పైసా కూడా పెంచలేదన్నారు. ఈ పోర్టల్‌లో అక్రమ రిజిస్ట్రేషన్లకు తావు ఉండదన్నారు. రిజిస్ట్రేషన్ల కోసం పైరవీలు చేసే అవసరం ఉండదన్నారు. ఎవరి భూమిని మరెవరో ముట్టుకునే అవకాశాలు లేవన్నారు. అలా జరక్కుండా పోర్టల్‌లో పక్కాగా ఏర్పాట్లు జరిగాయన్నారు. మీ-సేవా, ధరణి పోర్టల్ వ్యక్తిగతంగా కార్యాలయానికి వెళ్లి భూములు రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చు అని తెలిపారు. ధరణి పోర్టల్ నమూనా పత్రాలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు.

నమూనా పత్రాల ఆధారంగా ఎవరికి వారే రిజిస్ట్రేషన్ పక్రియ చేసుకోవచ్చు. కొత్తగా జరిగే క్రయ, విక్రయాల రిజిస్ట్రేషన్ల పక్రియ 15 నిమిషాల్లోనే పూర్తవుతుంది. ఒక వేళ డాక్యుమెంట్ రైటర్ల సహాయం కావాలంటే వాళ్లు అందుబాటులో ఉంటారని చెప్పారు. డాక్యుమెంట్ రైటర్లు గతంలో లాగా ఎలా పడితే అలా రుసుం వసూలు చేసేందుకు వీల్లేదన్నారు. డాక్యుమెంట్ రైటర్లు తీసుకోవాల్సిన రుసుం కూడా ప్రభుత్వం నిర్ణయిస్తుందన్నారు. డాక్యుమెంట్ రైటర్ల పేర్లను జిల్లా కలెక్టర్లు ప్రకటిస్తారని తెలిపారు.

మేడ్చెల్ మల్కాజ్‌గిరి జిల్లా మూడు చింతలపల్లిలో ధరణి పోర్టల్ ప్రారంభించిన అనంతరం మాట్లాడిన సిఎం కెసిఆర్

ధరణి పోర్టల్‌లో 99 శాతం సాంకేతిక సమస్యలు రాకుండా రూపకల్పన చేశామన్నారు. సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించే బృందాలు అందుబాటులో ఉంటాయని సీఎం స్పష్టం చేశారు. ఇకపోతే ధరణిలో రిజిస్ట్రేషన్ చేసుకోగానే బ్యాంకు ఖాతా పుస్తకంలో మార్పులు వస్తాయని అన్నారు. అమ్మిన వారి పుస్తకంలో వివరాలు తొలగించి కొన్నవారి పుస్తకంలో నమోదు చేస్తారని అన్నారు. అలాగే కొత్త పాస్ పుస్తకం కోసం కొంత ఛార్జీ చెల్లించక తప్పదన్నారు. తెలంగాణ రైతుల భూముల సంపూర్ణ రక్షణ కోసమే ధరణి పోర్టల్ ను తీసుకొచ్చినట్టు తెలిపారు. గొప్ప గొప్ప సంస్కరణలు వచ్చినపుడు చిన్న చిన్న సమస్యలు వస్తాయని, ఎదుర్కొని నిలబడినప్పుడు అభివృద్ధి సాధిస్తామని అన్నారు. రాష్ట్రంలో ఇకపై అక్రమ రిజిస్ట్రేషన్లు జరగవని, అరగంట లోపే రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ పూర్తవుతుందని సీఎం కేసీఆర్ అన్నారు.

బతికున్నంత వరకు రైతుబంధు ఆగదు

-ధరణి ప్రారంభోత్సవంలో సిఎం కెసిఆర్

మేడ్చల్,అక్టోబర్29(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో కేసీఆర్ బతికున్నంత వరకు ఎవడు అడ్డమొచ్చినా.. రైతుబంధు పథకం ఆగదని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. రైతులు వాళ్ల అప్పులుకట్టి సొంత పెట్టుబడి జేబుల్లోకి రావాలన్నదే తన కోరిక అని సీఎం ఉద్ఘాటించారు. కరోనా వచ్చి రాష్ట్ర ఆదాయం పూర్తిగా పడిపోయింది. కేంద్రం నుంచి జీఎస్టీ కింద వచ్చే డబ్బులు కూడా ఆగిపోయాయి. అయినప్పటికీ సంక్షేమ, అభివృద్ధి పథకాలు ఆగలేదు. రైతుబీమా, రైతుబంధు పథకాలకు డబ్బులు పంపిణీ చేశామన్నారు. కరోనా సమయంలోనూ 48 గంటల్లో 58 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి నగదు జమ చేశామని సీఎం స్పష్టం చేశారు. ఇప్పుడిప్పుడే తెలంగాణ రైతులు బాగుపడుతున్నారు. ఉచిత కరెంట్ ఇవ్వడం, వర్షాలు పడడంతో రైతులు తేట పడుతున్నారని చెప్పారు. రైతుకు బాకీలన్నీ తీరిపోయి.. కొంత డబ్బు జేబులో ఉన్నప్పుడే బంగారు తెలంగాణ సాధ్యమైనట్లు అని సీఎం తెలిపారు. ధరణి పోర్టల్ ప్రారంభం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఎం ఈ విషయం స్పష్టం చేశారు

సాదా బైనామాలకు మరో వారం గడువు

-ఆ తరవాత ఇక రిజిస్ట్రేషన్లు చేసుకోవాల్సిందే: కెసిఆర్

మేడ్చల్,అక్టోబర్29(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో సాదా బైనామాల గడువు మరో వారం పొడిగిస్తున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించారు. సాదాబైనామాల ద్వారా క్రయ, విక్రయాలు జరిపిన వాళ్లు చివరి అవకాశం వినియోగించుకోవాలన్నారు. భవిష్యత్‌లో సాదా బైనామాలకు అవకాశం ఉండదని తేల్చిచెప్పారు. ధరణి పోర్టల్ ప్రారంభం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఎం ఈ విషయం స్పష్టం చేశారు. భూముల క్రయ, విక్రయాలన్నీ రిజిస్ట్రేషన్ పక్రియ ద్వారా జరుగుతాయని స్పష్టం చేశారు. ఇప్పటికే ఒక లక్ష 64 వేల దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ వారం రోజుల్లో మీ సేవ, కలెక్టర్ ఆఫీసుల్లో దరఖాస్తు చేసుకోవచ్చు. రూపాయి ఖర్చు లేకుండా పట్టాలు చేసి పాస్‌బుక్ జారీ చేస్తారని తెలిపారు. వారం తర్వాత సాదాబైనామా ఉండదు. రిజిస్ట్రేషన్ ద్వారానే భూ మార్పిడి జరుగుతుందన్నారు. పోడు భూములు, అటవీ భూములు, వక్ఫ్ భూముల వివాదాలను కూడా పరిష్కరిస్తామన్నారు. ఈ సమస్యలకు సమగ్ర సర్వే సమాధానం చెబుతుందని సీఎం కేసీఆర్ తెలిపారు.

ముంపు బాధితులు ముంచేదెవరినో?

నేటినిజం
శుక్రవారం 30-10-2020

గతంలో ఎప్పుడూ..ఏ ఎన్నిక విషయంలో ఇంతగా రచ్చ జరగలేదు. అలాగే రాజకీయ పార్టీలు ఇంతగా దృష్టి సారించలేదు. ఉమ్మడి రాష్ట్రంలో సిద్దిపేట ఉప ఎన్నిక సందర్భంగా కెసిఆర్ అభ్యర్థిగా నిలబడ్డా కూడా ఎలాంటి టెన్షన్ కలగలేదు. కానీ దుబ్బాక ఉప ఎన్నికపై ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అందుకే రాష్ట్ర రాజకీయం ప్రస్తుతం దుబ్బాక ఉప ఎన్నిక చుట్టూనే తిరుగుతోంది. తమకు తిరుగులేదన్న ధీమాతో ఉన్న టిఆర్ఎస్ కూడా ఇక్కడ చెమటోడ్చాల్సి వస్తోంది. మంత్రి హరీష్ రావు గెలుపు బాధ్యతను భుజానికేసుకుని ఊరూవాడా చుట్టేస్తున్నారు. అధికార పార్టీలో ఉంటూ విపక్ష పార్టీలను విమర్శిస్తూ అభివృద్ధికి తనదే బాధ్యతని హామీ ఇస్తున్నారు. నిజానికి ఇక్కడ ప్రధాన సమస్య మల్లన్న సాగర్ ముంపు బాధితులు. వారికి సరైన పరిహారం ఇవ్వలేదు. అలాగే వారికి పునరావాసం సరిగా కల్పించలేదు. అలాగే వారిపై కేసులు పెట్టి బలవంతంగా భూ సేకరణ జరిపారు. అలాగే వారిని బలవంతంగా ఊర్లు ఖాలీ చేయించారు. వారికి సక్రమంగా ఇళ్లు కట్టివ్వలేదు. హైకోర్టులో కేసులు నడిచాయి. వీరంతా ఇప్పుడు ఆగ్రహంగా ఉన్నారు. వీరు ఓటు ఎటు వేస్తారో అన్న భయ సహజంగానే అధికార పార్టీకి పట్టుకుంది. దీనికి తాజా నిదర్శనం ప్రచారంలో మంత్రి హరీష్ రావును నిలదీసారు. అందుకే టిఆర్ఎస్ పార్టీ ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా, విపక్షాలకు అవకాశం ఇవ్వకుండా ప్రచారం చేస్తోంది. విపక్షాలపై ఎదురుదాడికి దిగుతోంది. అయితే మల్లన్న సాగర్ భూ నిర్వాసిత గ్రామాల ప్రజలు అధికార పార్టీని నమ్ముతారా..నమ్మి ఓటేస్తారా అన్నదానిపై ఫలితం ఆధారపడి ఉంది. ఇకపోతే ప్రభుత్వంపై సహజంగానే కొంత వ్యతిరేకత ఉంది.అయితే అది ఓడిపోయేంత వ్యతిరేకతగా చూడాల్సిన పనిలేదు. అయినా విపక్షాలు ఈ అవకాశాలన్ని తమకు అనుకూలంగా మార్చుకోవాలని చూస్తున్నాయి. రాష్ట్ర రాజకీయాల్లో బలమైన శక్తిగా ఎదుగుతున్న క్రమంలో జరుగుతున్న దుబ్బాక ఉపఎన్నికతో జనం దృష్టి తమపైపడేలా బిజెపి తనవంతుగా ప్రయత్నాలు చేస్తోంది. టీఆర్ఎస్‌కు ముచ్చెమటలు పట్టిస్తూ, ఆ పార్టీ నాయకులంతా మకాం వేసి ప్రచారంలో దూసుకుని పోతున్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా మరోవైపు నరుక్కు వస్తోంది. మొత్తంగా రామలింగారెడ్డి సానుభూతి అన్నది ఇక్కడ ప్రచారాస్త్రం కాకుండా పోయింది. అధికార పార్టీ పనితీరే ప్రధాన ప్రచారాస్త్రంగా మారింది. ముంపుబాధితుల సమస్యలే ప్రధాన ప్రచారవస్తువుగా మారింది. ఇక దుబ్బాకలో అనేక సమస్యలు పేరుకుని ఉండడంతో దుబ్బాక ఉప ఎన్నిక రాజకీయాలు వేడెక్కాయి. రాష్ట్రంలో బీజేపీ ఎక్కడున్నదని, దానిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని, కాంగ్రెస్‌కు అడ్రస్ లేదని అంటున్నా..అధికార టిఆర్ఎస్‌లో ఎక్కడో కొంత భయం వెన్నాడు తోంది.అయినా మేక పోతు గాంభీర్యం తప్పదు కనుక మంత్రి హరీష్ రావు ప్రచారంలో ఎక్కడా వెనకడుగు వేయడం లేదు. మల్లన్న సాగర్ నిర్వాసితులకు న్యాయం జరిగి వుంటే, దుబ్బాకలో సమస్యలు లేకుండా ఉండివుంటే ఇంతగా ప్రచారార్భాటం అవసరం లేదు. హరీష్ రావు కాలికి బలపం కట్టుకుని తిరగాల్సిన అవసరం లేదు. టిఆర్ఎస్ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ఎన్నికను గట్టెక్కించేవి. కానీ అలా జరగలేదన్న భావన కనిపిస్తోంది. అందుకే కెసిఆర్ కూడా ప్రచారంలో దిగుతారన్న సంకేతాలు వస్తున్నాయి. గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్ల..ఈ మూడు నియోజకవర్గాల్లో కనపడుతున్న అభివృద్ధి.. దుబ్బాకలో కనపడటం లేదన్నది నిర్వివాదాంశం. దివంగత ఎమ్మెల్యే రామలింగారెడ్డి చెయ్యని అభివృద్ధి ఆయన భార్య సుజాతమ్మ చేస్తుందనే నమ్మకం ఏమిటి అన్న ప్రశ్నలకు సమాధానం లేదు. మూడు సార్లు గెలిచిన రామలింగారెడ్డినే ఏ రోజూ అసెంబ్లీలో మాట్లాడనివ్వని టీఆర్ఎస్ సుజాతమ్మను మాట్లాడనిస్తుందా అని కూడా ప్రచారంలో ఇతర పార్టీలు ప్రశ్నిస్తున్నాయి. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో టిఆర్ఎస్‌ను ఢీకొనే సత్తా కాంగ్రెస్, బిజెపిలకు లేదు. టిఆర్ఎస్‌ను దుబ్బాకలో ఓడించడం అన్నది ఇప్పట్లో అసాధ్యం. ఈ విషయాలు ఈ రెండు పార్టీలకు తెలుసు. గెలుస్తామన్న విషయం కూడా టిఆర్ఎస్ శ్రేణులకు తెలుసు. అయినా సమస్యలు ఎక్కడైనా తిరగబెడతాయా అన్న భయం మాత్రం టిఆర్ఎస్‌లో కనిపిస్తోంది. అందుకే మల్లన్న సాగర్ నిర్వాసితులను బుజ్జగించే పనిలో మంత్రి హరీష్ రావు పడ్డారు. ఆయా గ్రామాల వారిని తీసుకుని వచ్చి వారితో తామంతా టిఆర్ఎస్ వెంటే అని ప్రకటనలు చేయిస్తున్నారు. సాధారణంగా నియోజక వర్గ అభివృద్ధి, అక్కడి సమస్యల ఆధారంగా ఎన్నికల ప్రచారం సాగుతుంది. కానీ స్థానిక అంశాలపై సమాధానం చెప్పేందుకు టీఆర్ఎస్ ముందుకు రావడం లేదు. ఎదుటి పార్టీలను విమర్శించడమే లక్ష్యంగా ప్రచారం సాగుతోంది. నిర్వాసితులకు ఎందుకు న్యాయం జరగలేదన్న దానికి సమాధానం రావడం లేదు. మంత్రి హరీశ్ రావు తెలివిగా సంబంధం లేని అంశాలపై మాట్లాడుతున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు చేపట్టిన మాణిక్యం ఠాకూర్ తన బలాన్ని నిరూపించుకునే ప్రయత్నంలో భాగంగా పార్టీ నాయకుల్లో జోష్ పెంచడానికి ప్రయత్నం చేస్తున్నారు. కింది స్థాయిలో పార్టీ కేడర్‌కు ఉత్సాహం నింపుతున్నారు. రాష్ట్ర నాయకుల మధ్య సమన్వయం లేకపోయినా వారందరినీ ప్రచారంలో దింపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస రెడ్డి గతంలో టీఆర్ఎస్‌లో పని చేయడం వల్ల తమకు కలసి వస్తుందన్న ధీమాలో ఉన్నారు. ఆయన తండ్రి చెరుకు ముత్యంరెడ్డిపై ఉన్న సానుభూతి కలసి వస్తుందన్న ధీమాలో ఉన్నారు. ఇక ఎవరికీ కొమ్ముకాయని స్థానిక యువత సోషల్ మీడియా వేదికగా దుబ్బాక వెనుక బాటుతనంపై నాయకులను ప్రశ్నిస్తున్నారు. నిరుద్యోగ యువత కూడా ఈ పాత్రను పోషిస్తోంది. భూ నిర్వాసితుల్లో యువత కూడా ఉంది. వీరంతా ఎటువైపు మొగ్గు చూపుతార్నదే టిఆర్ఎస్ అసలు భయంగా ఉంది. లేకుంటే టిఆర్ఎస్ ఇంతగా చెమటోడ్చాల్సిన అసవరం లేదు.

బీహార్ ఎన్నికల్లో కానారని కరోనా భయం

-యధావిధిగా ఓటింగ్‌లో పాల్గొన్న జనం

పాట్నా,అక్టోబర్29(ఆర్ఎన్ఎ): బీహార్‌లో కరోనా యాక్టివ్ కేసులు దాదాపు పది వేలు ఉన్నా ప్రజలు లెక్కచేయకుండా.. అసెంబ్లీ ఎన్నికల తొలిదశ పోలింగ్‌లో భారీగా పాల్గొన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల దగ్గరా ఉదయం నుంచే ఓటర్లు బారులుతీరి కనిపించారు. ఓటింగ్‌లో మాస్క్ తప్పనిసరి చేశారు. వచ్చిన ఓటర్లందరినీ థెర్మల్ స్క్రీనింగ్ చేశారు. అయితే ఎక్కడా కరోనా భయం కానరాలేదు. నాయకులు తమ ప్రచారంలో చూపిన ఉత్సాహాన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు చూపారు. మొత్తంగా కరోనా భయాందోళన లకు తావీయకుండా బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తొలి దశ పోలింగ్ ముగిసింది. ఐదు గంటల వరకూ లెక్క ప్రకారం అయితే 52.24 శాతం పోలింగ్ నమోదయ్యాయింది. మొదటి దశలో 6 జిల్లాల్లోని 71 స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. కరోనా నిబంధనల మధ్య ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

కరోనా లక్షణాలు ఉన్న వారు, 80 ఏళ్లకు పైబడిన వారు పోస్ట్ బ్యాలెట్ వినియోగించుకునే అవకాశం కల్పించారు. అయితే గతంలో కంటే ఈసారి ఓటింగ్ పెరుగుతుందని చెప్పాలి ఎందుకంటే 2015, మొదటి దశ ఎన్నికల్లో 54.94 శాతం, పోలవ్వగా మొన్నటి లోక్ సభ ఎన్నికల్లో 53.54 శాతం పోలయ్యాయి. ఈరోజు ఆరు గంటలకి క్యూలో ఉన్నవారిని కూడా వోట్ వేయడానికి అనుమతించారు. ఈలెక్కన గతంలో కంటే ఈ ఓటింగ్ శాతం పెరగడం ఖాయం అనే చెప్పాలి. తొలి విడతలో మొత్తం 71 స్థానాలకు నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. నక్సల్ ప్రభావిత జిల్లాలైన గయా, రోహ్తాస్, ఔరంగాబాద్ లో భారీ భద్రత నడుమ పోలింగ్ నిర్వహించారు. మొత్తం 6 జిలాల్లో పోలింగ్ జరిగింది. 71 నియోజకవర్గాల నుంచి మొత్తం ఒక వెయ్యి 66 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. ఈసారి ఎన్డీఏ తరపున ప్రధాని నరేంద్ర మోడీ, ప్రస్తుత ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తదితరులు ప్రచారం చేశారు. కాంగ్రెస్, ఆర్జేడీ, వామపక్షాల కూటమి తరపున కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, తేజశ్వి ప్రసాద్ యాదవ్ ప్రచారంలో పాల్గొన్నారు. ఓటర్ల తీర్పుపై అందరిలో ఉత్కంఠ నెలకొంది. మరో రెండుదశలు ముగిస్తే తప్ప నవంబర్‌లో కౌంటింగ్ జరగదు.

వ్యాపారస్తులకు ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి

- మున్సిపల్ అధ్యక్షురాలు రామతీర్థపు మాధవి రాజు

రాజన్న సిరిసిల్లా, అక్టోబర్ 29 (నేటినిజం ప్రతినిధి):.వేములవాడ మున్సిపల్ పరిధిలో వ్యాపారం నిర్వహించుకునే ప్రతి ఒక్కరికి ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలియజేస్తూ గురువారం మున్సిపల్ అధ్యక్షురాలు రామతీర్థపు మాధవి రాజు, కమిషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డిలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వేములవాడ పట్టణంలోని వ్యాపారస్తులకు ట్రేడ్ లైసెన్స్ పై అవగాహన కల్పిస్తూ లైసెన్స్ తీసుకోవాలన్నారు. లైసెన్స్ తీసుకోని వారికి వ్యాపారం నిర్వహించడానికి అనుమతి ఉండదని తెలియజేశారు. ఇటీవలే మున్సిపల్ కార్యాలయంలో ట్రేడ్ లైసెన్స్ పై అవకతవకలు జరిగాయని, ఇకపై ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రతి ఒక్కరు విధిగా లైసెన్సులు తీసుకుని వ్యాపారం నిర్వహించుకోవాలని తెలిపారు. వేములవాడ మున్సిపాలిటీకి ప్రతి సంవత్సరం కేవలం లక్ష రూపాయలు మాత్రమే ట్రేడింగ్ లైసెన్స్ ల ద్వారా ఆదాయం వస్తుందని, పట్టణం లో 2000 లకు పైగ దుకాణాలు ఉన్నప్పటికీ అవగాహన లేక దుకాణదారులు లైసెన్స్ పన్ను చెల్లించటం లేదన్నారు.

పట్టణం లో ఉన్న దుకాణదారులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి లైసెన్స్ లు తీసుకొని, పట్టణ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని చైర్ పర్సన్ కోరారు. లైసెన్స్ కలిగి ఉంటే బ్యాంక్ నుండి రుణాలు పొందటానికి, మున్సిపల్ తరుపున మౌలిక వసతులు కలిగించటానికి ఆస్కా రం ఉంటుందన్నారు.

ధరణి పోర్టల్ తో రైతులకు మెరుగైన సేవలు..

-ఎంపీపీ బూర వజ్రమ్మ బాబు

రాజన్న సిరిసిల్లా, అక్టోబర్ 29 (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ వినూత్నంగా ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ సేవలతో రైతులకు మరిన్ని లాభాలు కలుగుతాయి వేములవాడ అర్బన్ ఎంపీపీ బూర వజ్రమ్మ అన్నారు, వేములవాడ అర్బన్ తాసిల్దార్ కార్యాలయంలో ధరణి పోర్టల్ సేవలు, సబ్ రిజిస్టర్ సేవలను స్థానిక తహసీల్దార్ మునిందర్ తో కలిసి గురువారం ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా, అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వం ధరణి సేవలను ప్రారంభించిందన్నారు, తాసిల్దార్ కార్యాలయం నుండి మీ సేవలో స్లాట్ బుక్ చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉందన్నారు, ధరణి పోర్టల్ సేవలతో రైతులకు అన్ని సేవలు ఏకకాలంలో పొందవచ్చన్నారు. తాసిల్దార్ కార్యాలయన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయం గా ముస్తాబు చేశారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్ ఆనంద్ , మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం హనుమాన్లు ,రుద్రవరం సింగిల్ విండో చైర్మన్ రేగుల పాటి కృష్ణదేవరావు, మండలంలోని సర్పంచులు , ఎంపిటిసిలు , రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు,

ప్రధానిపై ఏం మాట్లాడుతారో చెప్పండి

మంత్రిగా ఉంటూ మాట్లాడాల్సిన మాటలా ?
దుబ్బాకలో ఓటమి భయంతోనే కెటిఆర్‌లో అసహనం
-మండిపడ్డ ఎమ్మెల్సీ రామచంద్రరావు

సిద్దిపేట,అక్టోబర్29(ఆర్ఎన్ఎ): తమకూ నోరుందని, తాము నోరు తెరిస్తే ప్రధానిని కూడా వదలబోమని మంత్రి కెటిఆర్ చేసిన వ్యాఖ్యలపై బిజెపి భగ్గుమంది. ఓ మంత్రి స్థాయిలో ఉండి ఇవా మాట్లాడాల్సింది అని పార్టీ నేత, ఎమ్మెల్సీ రామచంద్రరావు అన్నారు. దుబ్బాకలో ఓటమి తప్పదనే కెటిఆర్ భయంగా ఉందని అర్థం అవుతోందన్నారు. వారిని ఓటమి భయం వెన్నాడుతోందని ఆయన అన్నారు. ఉప ఎన్నిక కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ.. తిరిగి బీజేపీ డబ్బులు పంపిణీ చేస్తోందని చెప్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నది ఎవరో దుబ్బాక ప్రజలు గమనించారని అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజలు ఎన్నుకున్న ఒక ఎంపీ అని కూడా చూడకుండా ఆయనపై దాడి చేసి గొంతు నులిమే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్యమా లేక గూండాయిజమా చెప్పాలన్నారు. దీన్ని బట్టి బీజేపీ బలమేంటో రుజువు అవుతున్నదని, బీజేపీకి పూర్తి అనుకూల ట్రెండ్ ఉందనేది స్పష్టమవుతున్నదని రామచంద్ర రావు అన్నారు. దుబ్బాకలో పరిస్థితులను చూస్తుంటే అధికార టిఆర్ఎస్‌లో అప్పుడే ఓటమి భయం పట్టుకుందన్నారు. ఒకవేళ ఈ ఎన్నికలో నైతికతను పాటిస్తే డిపాజిట్ దక్కడం కూడా కష్టమేనని అన్నారు. తమ పార్టీకి చెందిన రఘునందన్ రావు గెలిస్తే, అధికార పార్టీకి చెందిన 100 మంది ఎమ్మెల్యేలను ప్రశ్నిస్తాడని అన్నారు. అలాగే దుబ్బాక సమస్యలను అసెంబ్లీలో చర్చించే అవకాశం వస్తుందని అన్నారు. బీజేపీ ప్రజల ముందు పెట్టిన అంశాల చుట్టే ఈ ఉప ఎన్నిక ప్రచారం సాగడం బీజేపీ సాధించిన మొదటి విజయం అన్నారు. రఘునందన్ రావు గతంలో రెండు సార్లు అసెంబ్లీ ఎన్నికల్లో, ఒకసారి పార్లమెంట్ ఎన్నికల్లో ఇదే నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. గెలిచినా ఓడినా నియోజకవర్గాన్ని వీడకుండా దుబ్బాక సమస్యలపై గళమెత్తి పోరాటం చేసిన నాయకుడిగా రఘునందన్ రావుకు గుర్తింపు ఉండడం వల్ల నియోజకవర్గ ప్రజల్లో బీజేపీకి అనుకూల పవనాలు వీస్తున్నాయన్నారు. దుబ్బాక చుట్టూ రాష్ట్ర ప్రభుత్వంలో కీలకమైన వ్యక్తులు ఉన్నా ఈ నియోజక వర్గం మాత్రం అభివృద్ధికి దూరంగానే నిలిచిపోయిందని, ఇప్పుడు మాత్రం హరీష్ రావు దుబ్బాక అభివృద్ధి బాధ్యత తనదని చెబుతున్నారని అన్నారు. ఈ విషయాలు ప్రజలు బాగా గమనిస్తున్నారని అన్నారు.

దుబ్బాక పై ప్రభుత్వం చూపిన వివక్ష అడుగడుగునా కళ్లకు కట్టినట్లుగా కనపడుతున్నదని, ప్రచారంలో దానినే తాము ప్రస్తావిస్తున్నామని అన్నారు. దుబ్బాకలో అరాచకం రాజ్యమేలుతోంది. మంత్రి హరీశ్ దానిని ప్రోత్సహిస్తున్నారు. సిద్దిపేటలో పోలీసుల దౌర్జన్యాన్ని నిరసిస్తూ, దుబ్బాకలో శాంతియుతంగా ఎన్నికలు జరపాలని డిమాండ్ చేస్తూ సంజయ్ దీక్ష చేపట్టారని, ఇది రాష్ట్రవ్యాప్తంగా వైరల్ కావడంతో టిఆర్ఎస్ దుష్ట రాజకీయాలు ప్రజలకు తెలిసాయన్నారు. కేంద్రం ఏయే పథకాల్లో రాష్ట్రానికి ఎంత ఇస్తున్నదో స్పష్టంగా కేంద్ర ప్రభుత్వ వెబ్‌సైట్లలో వెల్లడిస్తుంటే దాన్ని వదిలేసి ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు ఎవరో సోషల్ మీడియాలో పెట్టిన దాన్ని ప్రాతిపదికగా చేసుకొని బీజేపీని సవాల్ చెయ్యడం ఏమిటిన్నారు. సోషల్ మీడియాలో ఎవరో ఏదో పెడితే దానిపై మాట్లాడుతున్న హరీశ్.. ప్రజలకు అందిస్తున్న రూపాయికి కిలో బియ్యంలో కేంద్రం అందిస్తున్న 90 శాతం వాటా గురించి ఎందుకు మాట్లాడరని అన్నారు. గ్రామాలకు, పట్టణాలకు కేంద్రం 15వ ఆర్థిక సంఘం ద్వారా అందిస్తున్న వేల కోట్ల రూపాయల నిధుల గురించి ఎందుకు మాట్లాడరని ఎమ్మెల్సీ ప్రశ్నించారు. కేంద్ర సహకారం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం నడిచే పరిస్థితి లేదన్నది గుర్తించాలన్నారు. ఆర్థికంగా బలంగా ఉన్న రాష్ట్రాన్ని దివాళా తీయించింది నిజమా కాదా అని అన్నారు.

రాజకీయంగా దూకుడు ప్రదర్శిస్తున్న బీజేపీ

తానే ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలన్న ఉబలాటం

హైదరాబాద్,అక్టోబర్29(ఆర్ఎన్ఎ): రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలని చూస్తున్న బిజెపి దూకుడుగా వ్యవహరిస్తోంది. 2023 ఎన్నికల్లో రాష్ట్రంలో కాషాయ జెండా ఎగురవేయాలని భావిస్తున్న బీజేపీకి దుబ్బాక ఉపఎన్నిక అందివచ్చిన అవకాశంగా భావిస్తోంది. అందుకే అన్ని శక్తులు ఒడ్డి పోరాడుతోంది. అందుకే ఉప ఎన్నికలో దూకుడుగా సాగుతోంది. గెలుస్తామన్న ధీమాతో ముందుకు సాగుతోంది. ప్రచారంలో పోటాపోటీగా దూసుకుని పోతోంది. అధికార టిఆర్ఎస్‌కు ధీటుగా విమర్శలు గుప్పిస్తోంది. సిద్దిపేట ఎపిసోడ్‌లో అధికార పార్టీని గట్టిగా ఢీకొనే ప్రయత్నం చేసింది. టిఆర్ఎస్ రాజకీయాలపై, వ్యూహాలపై పూర్తి అవగాహన ఉన్న సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డిని దుబ్బాక ఇన్‌చార్జిగా రంగంలోకి దింపింది. అలాగే రాష్ట్రంలోని ముఖ్య నాయకులందరినీ ఎన్నికల ప్రచారంలో భాగస్వాములను చేస్తోంది. మంత్రి హరీశ్ రావు పదేపదే బీజేపీ గోబెల్స్ ప్రచారం చేస్తోందని చేస్తున్న విమర్శలను ధీటుగా తిప్పికొడుతోంది. ఎంపి ధర్మపురి అర్వింద్ కేవలం హరీష్ రావు ఆరోపణలపైనే దృష్టి సారించి మాట్లాడుతున్నారు. వాస్తవానికి ప్రపంచంలో అతి పెద్ద గోబెల్స్ సీఎం కేసీఆరే అంటూ ఎదురుదాడికి దిగుతున్నారు. ఆయన అసెంబ్లీ సాక్షిగా అబద్దాలు చెప్పారు. దళితుడిని సీఎం చేస్తానన్నారు. దళితులకు మూడెకరాల భూమి, పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగులకు భృతి, గిరిజనులకు మూడెకరాల భూమి, ఇలా చెప్పుకుంటే పోతే సీఎం కేసీఆర్ చెప్పిన అబద్దాల గురించి జాబితాలో చోటుండదని ఎదురుదాడి చేస్తున్నారు. ఇప్పటికే టీఆంఎస్‌లో తన ఉనికి అంతంత మాత్రంగానే ఉండటంతో ఈ ఎన్నిక తర్వాత అటు పార్టీలోనూ, ఇటు సిద్దిపేట పరిసర ప్రాంతాల్లోనూ తాను చెల్లని రూపాయిగా మారతానేమో అనే భయం హరీశ్‌కు పట్టుకుందన్న ప్రచారంతో ముచ్చెమటలు పోయిస్తున్నారు. హరీశ్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా దుబ్బాకలో ఆయన మంత్రం పారదని అంటున్నారు. ఓటమి భయంతోనే బీజేపీని నిలువరించడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక అప్రజాస్వామిక పద్ధతులను అవలంబిస్తోందని ఎదురుదాడికి దిగుతున్నారు. డబ్బులు వెదజల్లి, బెదిరించి స్థానిక నాయకులను టిఆర్ఎస్ తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తోంది. ఎన్ని అక్రమ మార్గాలు ఎంచుకున్నా బిజెపి విజయాన్ని ఆపలేరు. దుబ్బాకలో ఒక నిశ్శబ్ద విప్లవం మొదలైంది. ప్రజలు సైలెంట్‌గా బీజేపీకి ఓటు వేసి రఘునందన్‌రావుకు అవకాశం ఇవ్వడానికి సిద్ధమయ్యారు. దుబ్బాకలో విజయం సాధి ంచి.. రాబోయే ఎమ్మెల్సీ, జీహెచ్ ఎంసీ, వరంగల్, ఖమ్మం కార్పొరేషన్ల ఎన్నికల్లోనూ విజయ బావుటా ఎగురవేయ ాలన్నది బిజెపి వ్యూహంగా ఉంది. ప్రచా ంలో అదే విషయాన్ని బీజేపీ ప్రధానంగా ప్రస్తావి స్తోంది. ఇకపోతే నిరుద్యోగ యువతను ఆకట్టుకోవడంలో బీజేపీ పూర్తిగా సక్సెస్ అయ్యిందనే చెప్పచ్చు. టిఆర్ఎస్ హయాంలో ధనిక రాష్ట్రం కాస్తా దివాళా తీసి , అప ్పుల రాష్ట్రంగా మారింది. లాక్‌డౌన్ విది ,స్తే జీతాలివ్వలేమని రాష్ట్ర ప్రభుత్వం చేతులె త్తేసింది. ఇలా అనేక అంశాలు ముందుకు తీసుకుని వచ్చి బిజెపి దూకుడు ప్రదర్శిస్తోంది.

నోట్లతో ఓట్లుకొనే పార్టీలకు బుద్ధి చెప్పాలి

దుబ్బాకపై ప్రత్యేక అభిమానం మాకే ఎక్కువ
-మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

సిద్దిపేట,అక్టోబర్29(ఆర్ఎన్ఎ): తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం పోరాడింది టీఆర్ఎస్ పార్టీ మాత్రమేని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. ధర్నాలు, రాస్తారోకోలు, రైలు రోకోలు చేసిన ఘనత తమదని అన్నారు. ఎమ్మెల్యే పదవులకు రాజీనామాలు చేసి, ఉద్యమంలో దుంకిన ఘనత తమదని ఆమె అన్నారు. దుబ్బాక ప్రచారంలో భాగంగా ఆమె సుజాతకు మద్దతుగా పలు గ్రామాల్లో ప్రయారం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో రామలింగన్న కూడా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. మరి అప్పుడు కాంగ్రెస్, బీజేపీ నాయకులు కనిపించ లేదన్నారు.

ఆనాడు మీరు రాజీనామాలు చేశారా అంటూ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మండిపడ్డారు. సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం సాధ్యపడింది. రాష్ట్రంలో అన్నివర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు విజయవంతంగా అమలు చేస్తున్నది టీఆర్ఎస్ సర్కారు మాత్రమే అన్నారు. దుబ్బాక ఉప ఎన్నికలో బీజేపీ నాయకులు అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. జీఎస్టీ పేరుతో ప్రజలపై పెనుభారం మోపింది బీజేపీ కాదా.. అని ప్రశ్నించారు. ఇవన్నీ పక్కనబెట్టి టీఆర్ఎస్ సంక్షేమ పథకాలు తమవే అంటూ ఝూటమాటలు చెప్పే బీజేపీని ప్రజలు ఛీ కొట్టే పరిస్థితి నెలకొందన్నారు. ఇక చేసేదేమీలేక దుబ్బాకలో నోట్లతో ఓట్లు కొనేందుకు అడ్డదారులు తొక్కుతున్నారని, నోట్లతో ఓట్లుకొనే పార్టీలకు ప్రజలే ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. టీఆర్ఎస్ అభ్యర్థి సోలిపేట సుజాతను భారీ మెజార్టీతో అందించాలని కోరారు. దుబ్బాక నియోజకవర్గంపై సీఎం కేసీఆర్‌కు, ఎమ్మెల్యేగా సుజాతక్కకు అభిమానం ఉంటుందన్నారు. భర్త ఆశయాలు నెరవేర్చాలన్న ఆకాంక్ష ఉంటుంది. కానీ, ఎక్కడి నుంచో వచ్చిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు ప్రేమ ఉంటదా..? అని ఆలోచించాలన్నారు. దివంగత ఎమ్మెల్యే రామలింగారెడ్డి తుది శ్వాస వరకు స్థానిక ప్రజల కోసమే పని చేశారన్నారు. సుజాతక్కను భారీ మెజార్టీతో గెలిపించి దుబ్బాకను మరింతగా అభివృద్ధి చేసుకుందామన్నారు.

ఈశాన్య రుతపవనాల ప్రభావం

మారిన వాతావరణ పరిస్థితులు

చెన్నై,అక్టోబర్29(ఆర్ఎన్ఎ): ఈశాన్య రుతు పవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించడంతో పాటు, వాటి ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా పూర్తిగా వాతావరణం మారింది. ఈ ఏడాది నైరుతి ప్రభావం రాష్ట్రంలో తక్కువే. కేరళ, కర్ణాటకల్లో కురిసిన వర్షాలకు ఇక్కడి జలాశయాలు నిండాయి.

ఈ పరిస్థితుల్లో ఈశాన్య రుతుపవనాల రూపంలో రాష్ట్రంలో వర్షాలు ఆశాజనకంగానే ఉంటాయని వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ పరిస్థితుల్లో బుధవారం ఈ పవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించాయి. రాష్ట్రంలో వాతావరణం పూర్తిగా మారింది.

సముద్ర తీర జిల్లాల్లో వర్షం పడడం, వాతావరణం పూర్తిగా మారింది. అండమాన్‌కు సమీపంలో బంగాళాఖాతంలో ద్రోణి ఏర్పడడం, ఈశాన్య రుతుపవనాల రాక వెరసి రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు పడనున్నట్టు వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ ఏడాది సరాసరి వర్షపాతం ఈ పవనాల రూపంలో నమోదయ్యే అవకాశాలు ఉన్నట్టు వాతావరణ కేంద్రం ప్రకటించింది.

బీహార్‌లో జంగిల్ రాజ్యానికి యత్నం

-ఆర్జేడీ, లెఫ్ట్ పార్టీల కూటమిపై మండిపడ్డ యోగి

పాట్నా,అక్టోబర్29(ఆర్ఎన్ఎ): బీహార్‌లో ఆటవిక రాజ్యాన్ని తిరిగి తీసుకురావాలని ఆర్జేడీ భావిస్తోందని ఉత్తర్ ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆర్జేడీ, లెఫ్ట్ పార్టీల కూటమిపై యోగి ఆదిత్యనాథ్ విమర్శలకు దిగారు. ఆర్జేడీ, లెఫ్ట్ పార్టీల కూటమి అధికారంలోకి వస్తే బిహార్‌లో మళ్లీ ఆటవిక రాజ్యాన్ని ప్రవేశపెడతాయని యోగి చెప్పారు. 15 ఏళ్ల కింద కొందరు వ్యక్తులు బిహార్ గుర్తింపునకు ముప్పు తెచ్చారు. ఇక్కడ జంగిల్ రాజ్ పవర్‌లో ఉన్నప్పుడు అవినీతి ఏ స్థాయిలో ఉండేదో ప్రజలు గుర్తు చేసుకోవాలి. ఆరేళ్ల కిందట ప్రధాని మోడీని ఎన్నుకున్నాక దేశ రాజకీయ ముఖచిత్రమే మారిపోయింది. ఇ

రైతు వేదిక నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి....

-జిల్లా కలెక్టర్ వెంకట్ రామ్‌రెడ్డి

సంగారెడ్డి అక్టోబర్ 29 (నేటినిజం ప్రతినిధి) జిల్లాలోరైతు వేదికలను త్వరిత గతిన పూర్తి చేసి రైతులకు వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ వెంకట్ రామ్ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు.

బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి లతో కలిసి ఎంపీడీవోలు ఎంపీవోలు పంచాయతీ రాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లతో రైతు వేది కల పురోగతి పై సమీక్షించి, దిశా నిర్దేశం చేశారు .

జిల్లాలోరైతు వేదికల నిర్మాణాలు సుమారు 80శాతం పూర్తయ్యాయని, 20 శాతం మాత్రమే తుది దశలో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. మిగతా జిల్లాల కన్నా జిల్లాలో రైతు వేదికలు పురోగ తి లో ఉ న్నందుకు ఆయా అధికారులందరి కృషి అని, అంకితభావంతో పని చేసినందుకు కలెక్టర్ అభినందించారు.

ప్రభుత్వం రైతు వేదికల నిర్మాణాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, రైతుల వినియోగార్థం రైతు వేదికలు కడుతున్నారని తెలిపారు.రైతు వేదికలు అన్నింటికీ విద్యుత్ కనెక్షన్ల పనులు పూర్తిచేయాలని, అదేవిధంగా మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లను ఇవ్వాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతు వేదికల లొకేషన్లను విద్యుత్ శాఖ ఎస్ ఈ కి ఇస్తే , వారి సిబ్బందితో విద్యుత్ కనెక్షన్లు ఇప్పిస్తారని ఆయన పేర్కొన్నారు.

ఇప్పటివరకు 93 రైతు వేదికలకు విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని, 23 కు మాత్రం ఇవ్వాల్సి ఉందని ఎస్ ఈ కలెక్టర్ కు తెలిపారు.

ఒకటి రెండు రోజుల్లోగా రైతు వేదికలకు మిషన్ భగీరథ నీటి కనెక్షన్ ఇచ్చే వీలును పరిశీలించాలని,నీటిని అందించే సోర్స్ గురించి పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని ఎంపీడీవోలు, మిషన్ భగీరథ అధికారులకు సూచించారు.

రైతు వేదిక ల చుట్టూ పచ్చదనం సంతరించుకునే విధంగా మూడు వరుసలలో, గ్రీన్ వాల్ మాదిరి ప్లాంటేషన్ చేయాలని ఎంపీడీఓలకు సూచించారు. మొదటి వరుసలో చిన్న రకం మొక్కలని, మిగితా రెండు వరుసల్లో పొడవైన పెద్ద మొక్కలు పెట్టాలని, ప్రణాళికతో మొక్కలు తీసుకురావాలని సూచించారు. అన్ని విషయాల్లోనూ ఏ ఈ ఓ లకు సరియైన అవగాహన కల్పించాలన్నారు.

రైతు వేదిక ల చుట్టూ మట్టి నింపాలని, అందుకు గ్రామ సర్పంచు , కాంట్రాక్టర్ లతో అనుసంధానం చేసుకుని పనిచేయాలని ఎంపీడీఓలకు తెలిపారు.

ప్లాంటేషన్ కు గ్రామపంచాయతీ గ్రీన్ బడ్జెట్ నుండి నిధులను వినియోగించాలని, రైతు

వే దికలలో ఫర్నిచర్ ఏర్పాటుకు ప్రణాళిక చేయాలని, అన్నింటిని త్వరితగ తిన పూర్తి చేసి ప్రారంభించడానికి సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ ఈ సమీక్ష సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ ఈ,, జడ్పీ సీఈఓ, డి పి ఓ, డి ఆర్ డి ఓ, అటవీశాఖ అధికారి ,పంచాయతీ రాజ్ డీ ఈ లు,వ్యవసాయ శాఖ అధికారి ,ఎంపీడీ వోలు, ఎం వీ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

ఇరిగేషన్ పనులకు ఉపాధిహామీ జోడింపు

అధికారులు, ఆయకట్టుదారులకు కలెక్టర్ సూచన

మహబూబ్‌నగర్,అక్టోబర్29 (ఆంఎన్ఎ): ఇరిగేషన్ పనులకు పెద్ద ఎత్తున ఉపాధి హామీ పథకం నిధులను వినియోగి ంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు అధికారులు, ఆయకట్టు దారులను కోరారు. చిన్న నీటిపారుదల శాఖ ద్వారా చేపట్టిన పనులపై ఆ శాఖ ఇంజినీరింగ్ అధికారుల తో సమీక్ష నిర్వహించారు. నీటి పారుదల శాఖ ద్వారా చెరువుల గట్లపై, కట్టలపై హరితహారం కింద మొక్కలను నాటాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. హరితహారం కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని చెప్పారు. వచ్చే సంవత్సరం చిన్న నీటి పారుదల శాఖ ద్వారా లక్ష మొక్కలు నాటేందుకు ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ఉపాధి హామీ పథకం నిధులతో నీటిపారుదల శాఖలో చాలా పనులు చేయడానికి ఆస్కారం ఉందని.. అందువల్ల కూలీలను ప్రోత్సహించి ఇరిగేషన్ పనులు చేపట్టాలని సూచించారు. ఇందుకుగాను అసిస్టెంట్ ఇంజనీర్, డిప్యూటీ ఇంజనీర్లకు ఒక లక్ష్యాన్ని నిర్దేశిరచి పనులు అప్పగించాలని చిన్న నీటి పారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నర్సింగ్ రావు, డీఆర్‌డీవో వెంకట్ రెడ్డిలను ఆదేశించారు. చెరువు కట్టలను పటిష్టపరచడం, ఫీడర్ ఛానల్ తదితర పనులన్నీ ఉపాధిహామీ కూలీల ద్వారా చేసేందుకు అవకాశం ఉందని ఆయన తెలిపారు.

దగ్గరి బంధువే డాక్టర్ కిడ్నాప్ సూత్రధారి

ఏడుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
ప్రధాన నిందితుడితో పాటు మరో ఆరుగురు పరారీ
-వివరాలు వెల్లడించిన సిపి సజ్జన్నార్

హైదరాబాద్,అక్టోబర్29(ఆర్ఎన్ఎ): దంత వైద్యుడు బెహజాట్ హుస్సేన్ కిడ్నాప్ కేసులో ఏడుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడితో పాటు మరో ఆరుగురు పరారీలో ఉన్నారు. నిందితుల నుంచి మూడు కార్లు, ఏడు సెల్‌ఫోన్లు, బొమ్మ తుపాకులు స్వాధీనం చేసుకున్నారు. సంఘటన జరిగిన 12 గంటల్లో కిడ్నాప్ మిస్టరీని పోలీసులు ఛేదించారు. నిందితులను సైబరాబాద్ సీపీ సజ్జనార్ మీడియా ఎదుట హాజరుపరిచారు. డాక్టర్ హుస్సేన్‌కు కిడ్నాప్‌కు కారణం బంధువు ముస్తఫా అనే వ్యక్తి సూత్రధారి అని పేర్కొన్నారు. ముస్తఫా ఆస్ట్రేలియాలో ఉండగా.. ఆర్థిక ఇబ్బందులతో ఇండియాకు చేరాడు.

హైదరాబాద్ రియల్ ఎస్టేట్, పూణెలో హోటల్ బిజినెస్ చేస్తున్నాడని పేర్కొన్నారు. ఇతనికి ముబాషిర్ అహ్మద్ అలియాస్ ఖాలిద్ అనే వ్యక్తితో ఆస్ట్రేలియాలో ఉద్యోగులుగా, పార్టనర్‌షిప్‌లో బిజినెస్ చేశారని పేర్కొన్నారు. ఇద్దరు జల్సాలకు అలవాటుపడడంతో ఆర్థిక ఇబ్బందులెదురయ్యాయని ఈ క్రమంలో ఎవరినైనా కిడ్నాప్ చేసి డబ్బులు డిమాండ్ చేయాలని ప్లాన్ వేశారని సీపీ సజ్జనార్ తెలిపారు. ఇందులో భాగంగా వారికి పరిచయం డాక్టర్ హుస్సేన్ కనిపించారని, బంధువు కావడంతో డబ్బు, ఆస్తిపాస్తుల గురించి వివరాలు తెలియడంతో కిడ్నాప్ చేసి డబ్బులు గుంజాలని ముస్తఫా పథకం వేశాడని పేర్కొన్నారు.

వైద్యుడు ముస్తఫాకు బంధువు కావడం, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండడంతో తాను కొత్తగా నిర్మించిన భవంతిలోనే తాను కింద హాస్పిటల్ నడుపుకుంటూనే.. పై అంతస్థులోనే ఓ ప్లాట్‌ను ఇచ్చాడు. దీంతో ముస్తఫా డాక్టర్‌కు మరింత దగ్గరయ్యాడు. ఈ క్రమంలో వారి ఆర్థిక పరిస్థితి తదితర వివరాలన్నీ ముస్తఫా ఆరా తీసి, తెలుసుకున్నాడు. ఈ క్రమంలో ముస్తఫా, ఖాలిద్ కలిసి కిడ్నాప్ పథకాన్ని తెరపైకి తీసుకువచ్చాడు. ఇందుకు బృందాలను ఏర్పాటు చేసుకున్నారు. ఒక బృందం కిడ్నాప్ చేస్తే.. మరో బృందం కర్ణాటకకు తరలించేలా స్కెచ్ చేశారు. ఇందులో భాగంగా పూణెళికు చెందిన గణెళిశ్ అలియాస్ గునియా, సుమిత్, అక్షయ్, విక్కీ, సల్మాన్ సహాయం తీసుకున్నారని, అలాగే వారికి కూకట్‌పల్లి ఎల్లమ్మబండలో ఉండే ఇమ్రాన్ అనే వ్యక్తి సహకారం అందించాడు. అలాగే వీరికి ఉడిపికి చెందిన పృథ్వీతో పాటు మరికొందరు భాగస్వాములయ్యారని తెలిపారు. అనుకున్న ప్రకారం బురఖాలో వచ్చి బొమ్మ తుపాకీతో డాక్టర్‌ను బెదిరించి కిడ్నాప్ చేశారని, అనంతరం డాక్టర్ హుస్సేన్ భార్యకు ఫోన్ చేసి రూ.10 కోట్లు డిమాండ్ చేశారని చెప్పారు. కర్ణాటకకు తరలిస్తుండగా ఏపీ పోలీసులను అప్రమత్తం చేసి, నిందితులను పట్టుకున్నట్లు సజ్జనార్ వివరించారు. కిడ్నాప్‌లో కేసులో ఏడుగురిని అరెస్టు చేశామని, పరారీలో ఉన్న ప్రధాన నిందితుడితో పాటు మిగతా వారిని అరెస్టు చేస్తామని సీపీ తెలిపారు.

సఖి కేంద్రానికి ఆయా శాఖలు తోడ్పాటు అందించాలని ..!!

-జిల్లా కలెక్టర్ హనుమంతరావు

సంగారెడ్డి, అక్టోబర్ 29 బుధవారం కలెక్టరేట్ మిని సమావేశ మందిరంలో సఖి మేనేజ్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సఖి కేంద్రం సిబ్బంది సమర్థవంతంగా పని చేస్తున్నారని అభినందించారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అన్ని వేళల కావలసిన మందులు, వైద్యసహాయం అందించేలా ఉండాలన్నారు. సఖి కి తోడ్పాటుని అందిస్తున్న స్వచ్ఛంద సంస్థలు సామాజిక స్పృహతో పనిచేస్తున్నాయని అన్నారు.

స్త్రీలు, బాలికలు ఎదుర్కొంటున్న వివిధ వేధింపులు, హింసల నుండి రక్షణ కల్పిస్తూ అవసరమైన అన్ని సహాయాలను అందించడానికి సఖి సెంటర్ కృషి చేస్తుందన్నారు. ఎడ్యుకేషన్ సిస్టం లోనే పిల్లలకు అన్ని విధాలా అవగాహన కల్పించేలా చూడాలన్నారు. అప్పుడే ఏలాంటి సమస్యలు రావని ఆయన అభిప్రాయపడ్డారు.సరైన అవగాహన కల్పించాలని అందుకు ప్లాన్ చేయాలని సూచించారు.

ప్రభుత్వ సూచనలు

పాటిస్తూనే, జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న వివిధ రకాలైన హింసల నుండి రక్షణ కల్పించే విధంగా దృష్టి సారించాలన్నారు. డొమెస్టిక్ వైలెన్స్ కేసులు ఎక్కువగా ఉంటున్నాయని, వాటిని పరిష్కరించడంలో సరైన కౌన్సిలింగ్ అవసరం ఉంటుందన్నారు. అలాంటి కేసులను కౌన్సిలింగ్ చేసి పరిష్కరించే దిశగా చూడాలన్నారు.

అంకితభావంతో పనిచేయాలని, నిఘా వ్యవస్థ కొనసాగాలని పేర్కొన్నారు. జిల్లాలో స్వచ్ఛంద సంస్థలు ఎన్ని పనిచేస్తున్నాయన్న వివరాలను అందించాలని స్త్రీ శిశు సంక్షేమ అధికారికి ఆదేశించారు. తహసిల్దార్లు,సబ్ ఇన్స్పెక్టర్ లకు అట్టి జాబితాను అందించి రెగ్యులర్గా పర్యవేక్షించడానికి, తనిఖీలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.

అదేవిధంగా అదనపు ఎస్పీ, లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ, తాను జిల్లాలో నీ స్వచ్ఛంద సంస్థల ను ఆకస్మికంగా సందర్శిస్తమన్నారు. సర్వీసెస్ చేసే స్వచ్ఛంద సంస్థలను రెన్యువల్ చేయాలని , రెన్యువల్ చేసేటప్పుడు జాగ్రత్తగా అన్ని పరిశీలించాలని కలెక్టర్ సూచించారు.లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ఆశాలత మాట్లాడుతూ కాంప్రమైజ్ అయిన కేసులలో సఖి కేంద్రం వద్ద నే ముగించకుండా,లీగల్ గా కోర్టు ద్వారా డిక్రీ పొందితేనే చట్టబద్ధత ఉంటుందని తెలిపారు. ఆ దిశగా చర్యలు చేపట్టాలని సఖి సిబ్బందికి సూచించారు. సఖి లో రక్షణ పొందుతున్న వారికి శాశ్వత పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. అదేవిధంగా వారు మానసికంగా, ఆర్థికంగా నిలదొక్కుకునేలా మనోధైర్యాన్ని కల్పించి చేయూతనందించాలని సూచించారు.

అనంతరం సఖి కేంద్రం సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో అదనపు ఎస్పి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి పద్మావతి డి ఎం అండ్ హెచ్ ఓ రాథోడ్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి మణెమ్మ ,విద్యాశాఖ, పంచాయతీ శాఖ ప్రతినిధులు, సిడబ్ల్యుసి శివ కుమారి, డాక్టర్ సుందరి, సఖి కేంద్రం సిబ్బంది, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధికి భారీగా విరాళాలు

హైదరాబాద్,అక్టోబర్29(ఆర్ఎన్ఎ): వరద బాధితుల సహాయార్థం సామాజిక బాధ్యతతో పలువురు వ్యక్తులు, సంస్థలు సీఎం సహాయనిధికి విరాళాలు అందిస్తున్నారు. ఈ క్రమంలో భాగంగా ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఎఫ్‌టీసీసీఐ) సీఎంఆర్ఎఫ్‌కు రూ. 25 లక్షల సాయాన్ని అందజేసింది. ఈ మేరకు ఎఫ్‌టీసీసీఐ ప్రతినిధులు చెక్కును మంత్రి కేటీఆర్‌కు అందజేశారు. అదేవిధంగా గిప్ట్ ఏ స్మైల్ కార్యక్రమం కింద లీడ్‌స్పేస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అంబులెన్స్‌ను అందజేసింది.

పరివర్తన దిశగా ముందుకు సాగుతున్న భారత్

కోవిడ్ ప్రతి రంగాన్ని ప్రభావితం చేసింది
రామకృష్ణమఠం డైరెక్టర్ స్వామి బోధమయానంద

హైదరాబాద్,అక్టోబర్29(ఆర్ఎన్ఎ): భారత సమాజం అపూర్వమైన పరివర్తన దిశగా ముందుకు సాగుతోందని 'వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్స్‌లెన్స్, రామకృష్ణమఠం హైదరాబాద్' డైరెక్టర్ స్వామి బోధమయానంద అన్నారు. కోవిడ్ 19 ప్రతి రంగాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోందని, పని సంస్కృతిని కూడా పూర్తిగా మార్చేసిందని అభిప్రాయపడ్డారు. దక్షిణ మధ్య రైల్వే అవగాహన వారోత్సవాల్లో భాగంగా 'జాగృత భారతం - సంపన్న భారతం' పేరుతో ఓ వెబినార్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి బోధమయానంద మాట్లాడుతూ... మంచి విషయాలను మాత్రమే వినాలని, వాటి గురించే మాట్లాడుతూ... వాటిని ఆచరిస్తూ జీవితాలను అర్థవంతంగా మార్చుకోవాలని సూచించారు. యువతను, ప్రజలను సరైన మార్గంలో నడిపించడానికి సమాజానికి దీపస్తంభాల వంటి వ్యక్తులు అవసరమని పేర్కొన్నారు. మానవ విశిష్టతను చాటే సమయం ఆసన్నమైందని, మంచి పరివర్తకులుగా మారాల్సిన సమయం కూడా వచ్చిందని స్వామి బోధమయానంద తెలిపారు. లోకసత్తా అధినేత డా. జయప్రకాశ్ నారాయణ మాట్లాడుతూ... సమాజంలో అవినీతి నిర్మూలన జరగాలంటే సంస్థాగత వ్యవస్థ అవసరమని సూచించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవను అందించే దిశగా, సంస్కరణలను అమలు చేశారని, దక్షిణ మధ్య రైల్వేలో సాంకేతిక పరిజ్ఞాన వినియోగం కూడా పెరిగిందని ప్రశంసించారు. అవినీతి పెరిగిపోతోందన్న భావన సమాజంలో ఉందని, వాస్తవానికి అవినీతి తగ్గుముఖం పడుతోందని జయ ప్రకాశ్ నారాయణ తెలిపారు. న్యాయ కోవిదులు ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్ మాట్లాడుతూ.. భారతీయులు తమ జీవితంలో ఆరు వేదాలతో ఎంతో ప్రభావితులయ్యారని, ప్రాచీన నాలుగు వేదాలే కాకుండా, మహాభారతం పంచమ వేదంగా పరిగణింపబడుతూ.. రాజ్యాంగం ఆరో వేదంగా పరిగణింపబడుతోందని శ్రీధర్ అన్నారు.

రైతులను ఆదుకోవడమే లక్ష్యం

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మంత్రి

మేడ్చల్ మల్కాజిగిరి,అక్టోబర్29 (ఆర్ఎన్ఎ): రైతును రాజును చేయటమే లక్ష్యంగా పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి ఆదుకుంటుందని మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. రైతుల ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేసేందుకు నిర్ణయించామని అన్నారు. ఘట్‌కేసర్ మండల పరిధి మాదారం, ఏదులాబాద్, ప్రతాపసింగారం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధర చెల్లించి పండించిన చోటనే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క రైతు ఆత్మహత్య చేసుకోలేదని పేర్కొన్నారు. రైతు బంధు, రైతు బీమా పథకాలను ప్రవేశపెట్టి అన్నదాతలను ఆదుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులతోనే మంచి ఫలితాలు

రైతులను ఆ దిశగా ప్రోత్సహించాలి
అధికారులతో సమీక్షలో మంత్రి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్,అక్టోబర్29(ఆర్ఎన్ఎ): సాగులో రసాయన ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రీయ ఎరువుల వినియోగం పెంచాలని ఈ విషయంలో రైతులను చైతన్యం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అధిక ఎరువుల వినియోగంతో రైతులు నష్టపోతున్నారని అన్నారు. సేంద్రియ ఎరువులతో దిగుబడులతో పాటు,నాణ్యమైన పంటలు ఉత్పత్తి జరుగుతుందన్నారు. బుధవారం మంత్రుల నివాస సముదాయంలో వ్యవసాయ, మార్కెటింగ్, ఉద్యానశాఖలు, విత్తన, మార్క్ ఫెడ్, వేర్ హౌజింగ్, అగ్రోస్ సంస్థల ఉన్నతస్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. శాస్త్రీయ పద్ధతిలోనే రైతులు ఎరువులను వినియోగించాలన్నారు. వచ్చే ఏడాదికి పచ్చిరొట్ట పంట విత్తనాలను పెద్దమొత్తంలో సేకరించి అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. రైతుబజార్లలో మిగిలే జీవ వ్యర్థాలను ఎరువులుగా మార్చేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు వ్యవసాయశాఖలో అన్నిస్థాయిల్లో పదోన్నతులు చేపట్టేందుకు అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి ఉన్నతాధికారులు, ఉద్యోగ సంఘాలను కూడా సంప్రదించి సూచనలు తీసుకోవాలన్నారు. పత్తి కొనుగోళ్లలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మొక్కజొన్న సేకరణ విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా మార్క్ ఫెడ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. డిసెంబరులో కందుల సేకరణకు కార్యాచరణ చేపట్టాల్సిందిగా తెలిపారు. వంట కొనుగోళ్లకు అవసరమయ్యే గోనెసంచులు అంచనాలకు అనుగుణంగా యుద్ధప్రాతిపదికన సేకరించి అందుబాటులో ఉంచాలన్నారు. ధరలు అదుపులోకి వచ్చే వరకు రైతుబజార్లలో ఉల్లిగడ్డల అమ్మకాలను కొనసాగించాలని అన్నారు. తెలంగాణ అవసరాలకు అనుగుణంగా ఉల్లి, టమాట ధరలు, సాగు విస్తీర్ణం స్థిరీకరణ కొరకు ఉద్యాన, మార్కెటింగ్ శాఖలు ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ కార్యదర్శి జనార్దన్ రెడ్డి, మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీబాయి, ఉద్యానశాఖ డైరెక్టర్ వెంకట్రాంరెడ్డి, విత్తనాభివృద్ధి సంస్థ ఎండీ కేశవులు, అగ్రోస్ ఎండీ రాములు, మార్క్‌ఫెడ్ ఎండీ భాస్కరాచారి తదితరులు పాల్గొన్నారు.

ధరణి పోర్టల్ ప్రారంభంతో తెలంగాణలో నవ శకం : మంత్రి పువ్వాడ

ఖమ్మం, అక్టోబర్29: తెలంగాణ రాష్ట్ర చరిత్రలో భూలావాదేవీల్లో ఇవాల్టి నుంచి సరికొత్త అంకం ప్రారంభం అయిందని, రెవెన్యూ చట్టంలో భాగంగా భూమికి సంబంధించి ఎలాంటి అవకతవకలు లేకుండా అత్యంత పారదర్శకంగా రెవిన్యూ సేవలు అందించాలనే ముఖ్యమంత్రి కేసీఆర్ ధరణి పోర్టల్ ను రూపొందించి ప్రారంభించారని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. సీఎం కేసిఆర్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని మూడు చింతలపల్లి మండల ఆఫీస్ లో ధరణి పోర్టల్ ను లాంఛనంగా ప్రారంభించడం శుభపరిణామం అన్నారు.

అందులో భాగంగా మంత్రి పువ్వాడ దత్తత మండలం ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథపాలెం మండల తహసీల్దార్ కార్యాలయంలో ధరణి పోర్టల్ ను సందర్శించి లాంఛనంగా సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..రెవెన్యూ చరిత్రలో ఇలాంటి రోజు రైతుల భూములు క్రయవిక్రయాలకు మంచి రోజులన్నారు. కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి మస్తిష్కం నుంచి వచ్చిన ఆలోచనలకు నేడు కార్యరూపంలోకి తీసుకురావడం పట్ల కేసీఆర్ కు రైతులపై ఎంత చిత్తశుద్ధి ఉందో తెలుస్తుందన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా 570 తాసిల్దార్ కార్యాలయాల్లో వ్యవసాయ భూములకు నేటి నుంచి రిజిస్ట్రేషన్లు కొనసాగుతాయన్నారు. ఇప్పటికే తాసిల్దార్ నాయబ్ తాసిల్దార్లకు, సిబ్బందికి ప్రభుత్వం శిక్షణ పూర్తి చేసిందన్నారు. ఈ రోజు నుంచే స్లాట్ బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించారని, నవంబర్ 2 నుంచి రిజిస్ట్రేషన్లు ప్రారంభం కానున్నాయన్నారని పేర్కొన్నారు. పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లతో పాటు మ్యుటేషన్లు ఒకేసారి జరగనున్నాయని, కోటీ 55 లక్షల ఎకరాల వ్యవసాయ భూముల వివరాలను ధరణి వెబ్‌సైట్‌లో నిక్షిప్తం చేస్తారన్నారు.

ఇక నుంచి పోర్టల్ ద్వారానే భూక్రయవిక్రయాలు జరగనున్నాయని, అవకతవకలకు ఆస్కారం లేని.. పూర్తి పారదర్శక విధానంలో సేవలందేలా ధరణి పోర్టల్ రూపొందించబడిందన్నారు. ఇక నుంచి రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు ఒకే కార్యాలయంలో ఏకకాలంలో జరుగుతాయని దీనితో భూ సమస్యలు తొలగిపోతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్, మేయర్ పాపాలాల్, మున్సిపల్ కమిషనర్ అనురాగ్ జయంతి , అదనపు కలెక్టర్ మధుసూదన్, డీసీసీబీ చైర్మన్ కూరకుల నాగభూషణం, సుడా చైర్మన్ విజయ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ వరుణ్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఇసి ముందే ఎందుకు ప్రభుత్వాన్ని సంప్రదించలేదు

ప్రభుత్వ సన్నద్ధతను ఎందుకు తెలుసుకోలేదు
ఏకంగా అఖిలపక్షానికి పిలవడంలో ఆంతర్యం ఏమిటి

విజయవాడ,అక్టోబర్29(ఆర్ఎన్ఎ): స్థానిక ఎన్నికల నిర్వహణ విషయంలో ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ చేసిన ప్రయత్నాలు నేలవిడిచి సాము చేసేవిగా ఉన్నాయి. కమిషనర్‌గా ఆయన ప్రభుత్వ ఉద్దేశాలను తెలుసుకోకుండా విపక్షాలతో సమావేశం ఏర్పాటు చేయడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. చంద్రబాబు ఆలోచనలు, ఆదేశాల మేరకు నడుచుకుంటున్నారని అధికార వైకాపా నేతలు ఘాటుగానే స్పందించారు. నిజానికి ప్రభుత్వ సన్నద్ధతను తెలుసుకుని ముందుకు సాగాల్సిన ఎన్నికల కమిషనర్ సొంతగానే ఎన్నికల నిర్వహణ చేద్దామన్నట్లుగా వ్యవహరించాన్న పరిస్థితి కనిపిస్తోంది.

వాయిదా పడిన స్థానిక ఎన్నికల గురించి జరిపిన అఖిలపక్ష సమావేశం ప్రతిష్టంభనను తొలగించ లేకపోగా మరింత జటిలం చేసింది. అఖిలపక్షం అనేది ఆయన తనుగానే తీసుకున్న నిర్ణయం కాబట్టి అధికార వైకాపా ఏకీభవించ లేదు. పైగా ఆయన వ్యవహారశైలి తెలుగుదేశంకు అనుకూలంగా వుందని మంత్రులు, పార్టీ ప్రతినిధులు పునురుద్ఘాటించారు. మొత్తంగా నిమ్మగడ్డ ఉండగా ఎన్నికలు జరపాలన్న ఆసక్తి అధికార పార్టీలో కానరావడంలేదు. గతంలో వివాదాల తర్వాత న్యాయపరమైన ఆదేశాల మేరకు అనివార్యంగా నిమ్మగడ్డను పునర్నియామకం జరిపినప్పటికీ ఎన్నిక నిర్వహణ మాత్రం జరిపే ఆలోచనలో ప్రభుత్వం లేదని తేలిపోయింది. అలాగే ఘర్షణకు లేదా విభేదాలు లేకుండా ప్రభుత్వంతో కలసి ముందుకు వెళ్లాలన్న ఆలోచన కూడా ఆయనకు లేదని తాజా పరిస్థితులను బట్టి అర్థం చేసుకోవచ్చు. రాజ్యాంగ సంస్థ అయిన

ఎస్ఇసి పట్ల ఈ విధంగా ప్రవర్తించడం ఏమిటిని ప్రభుత్వాన్ని ఆక్షేపించేవచ్చు. కానీ ఆయన ధోరణిని కూడా అలాగే ఉందని అనుకోవాలి. గతంలో ఎన్నిక వాయిదాకు వ్యతిరేకంగా ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లినప్పుడు కరోనా నేపథ్యంలో జరిగి పోయిన ఆ నిర్ణయాన్ని మళ్లీ తిరగదోడచ్చలేదని న్యాయ స్థానం చెప్పింది. అయితే కీలకమైన అంశమేమంటే గతంలో ఎన్నిక వాయిదా వేసే ముందు రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించి వుండాల్సింది. అలాగే ఈసారి తేదీ నిర్ణయించే ముందు మాట్లాడాలని ఆదేశించింది. కానీ అలా జరగలేదు కాబట్టి ఇప్పట్లో ఎన్నికలు నిర్వహించడం ప్రభుత్వం ముందుకు రాకపోవచ్చు. గత అనుభవాల తర్వాతనైనా ఎస్ఇసి తగు జాగ్రత్తలు తీసుకుంటుందని ఆశించారు. రాజ్యాంగ బాధ్యతలు నిర్వహించేవారు రాజకీయ పార్టీ పలె వ్యవహరించే అవకాశం వుండదు. కానీ జరుగుతున్న పరిణామాలు మాత్రం అలాగే ఉన్నాయి. ప్రభుత్వంతో ఎస్ఇసి వ్యవహార శైలి అంటీముట్టనట్లుగానే వుండిపోయింది. పంతాలు పట్టుదల లతో న్యాయస్తానాలకు వెళ్లడం పరిపాటిగా మారింది. ఇటీవలే దీనిపై హైకోర్టు కూడా ఆగ్రహపూరిత వ్యాఖ్యలు చేయవలసి వచ్చింది. ఆ సమయంలోనే నిమ్మగడ్డ ఎలాంటి సంప్రదింపు లేకుండా స్థానిక ఎన్నికలపై అఖిలపక్షం ప్రకటించారు. పేరుకు అఖిలపక్షం అన్నా విడివిడిగానే అభిప్రాయసేకరణ అన్నారు. ఎన్నికల సంఘ సమావేశాలలో దీర్ఘకాలంగా పాల్గొంటున్న వారికి ఇలా విడివిడిగా కలుసుకోవడం అరుదని బాగా తెలుసు. కోవిడ్ కారణంగా భౌతిక దూరం నిబంధనను ఆయన ముందుకు తీసుకుని వచ్చారు. టిడిపి నాయకుడు అచ్చెం నాయుడు మాత్రమే నిమ్మగడ్డకు పూర్తి మద్దతుగా నిలిచారు. పైగా గతంలో ఘర్షణలను కూడా గుర్తు చేశారు. అన్నిటినీ మించి ఎన్నిక కోసం కేంద్ర బలగాలను రప

తెలంగాణ రైతుల చరిత్ర తిరగ రాసిన నేత కెసిఆర్

ప్రతి రైతుకు రైతుబంధు పథకం ద్వారా పెట్టుబడి సాయం
నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం
దుబ్బాక ప్రచారంలో మంత్రి హరీష్ రావు

సిద్దిపేట,అక్టోబర్29(ఆర్ఎన్ఎ): తెలంగాణలో నైజాం పాలన నుంచి సమైక్యాంధ్ర పాలన వరకు భూమి శిస్తు వసూలు చేస్తే తెలంగాణలో మాత్రం సిఎం కెసిఆర్ శిస్తులేకుండా చేశారని ఆర్థిక మంత్రి

హరీష్ రావు అన్నారు. అంతేగాకుండా కేసీఆర్ మాత్రం భూమి ఉన్న ప్రతి రైతుకు రైతుబంధు పథకం ద్వారా డబ్బులిచ్చి చరిత్ర తిరగరాశారని హరీష్ రావు స్పష్టం చేశారు. దుబ్బాక నియోజకవర్గం ఉప ఎన్నిక నేపథ్యంలో తొగుట మండలం ఘనపూర్‌లో మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇచ్చిన ఏకైక ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే అని తెలిపారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్ ఇవ్వడం లేదు. ఎందుకు ఇవ్వడం లేదో ఆ పార్టీ నేతలు చెప్పాలన్నారు. గతంలో ఓట్ల కోసం లీడర్లు గ్రామాలకు వస్తే మహిళలు ఖాళీ నీటి బిందెలతో నిరసన తెలిపి తాగునీటి కోసం ప్రశ్నించేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదు. ముఖ్యమంత్రి కేసీఆర్ మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ మంచినీరు అందిస్తున్నారని తెలిపారు. విదేశీ మక్కలు తెచ్చి తెలంగాణ రైతుల నోట్లో మట్టి కొట్టాలని బీజేపీ నాయకులు చూస్తున్నారు. అందుకే మక్కల దరలు పడిపోయాయని అన్నారు. బీజేపీ నాయకులకు ఓట్ల ద్వారానే బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. దుబ్బాక అభివృద్ధి తన బాధ్యతే అని హరీష్ రావు మరోమారు స్పష్టం చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని సంక్షేమ పథకాలు విజయవం తంగా అమలవుతున్నాయి. రైతులకు ఎకరాకు రూ.10వేల పెట్టుబడి సాయం, ఉచిత కరెంట్, బీడీ కార్మికులు, ఆసరా పింఛన్లు, ఆడబిడ్డల పెండిళ్లలకు లక్ష రూపాయలు వస్తున్నాయి. ఇప్పుడు టీఆర్ఎస్ సంక్షేమ పథకాలన్నీ బీజేపీ పథకాలంటూ ఆ పార్టీ నాయకుల అసత్యపు, అబద్దాల ప్రచారాలతో ఝూటా పార్టీగా మారిందని హరీశ్‌రావు మండిపడ్డారు. టీఆర్ఎస్ తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ, నిరంతరం ప్రజలతో మమేకమై, ప్రజా సంక్షేమానికి, ప్రగతికి పరితపించే పార్టీ అని అన్నారు. ఎన్నికల తర్వాత బీజేపీ, కాంగ్రెస్ నాయకులు పత్తాలేకుండా పోతారని, ఇక్కడ ఉండేది టీఆర్ఎస్ నాయకులే అని గుర్తించాలన్నారు.

దేశంలో బీడీ కార్మికులకు పింఛన్ ఇస్తుందంటే కేవలం టీఆర్ఎస్ సర్కారేనన్నారు. ఎక్కడెక్కడి నుంచో వచ్చిన బీజేపీ నాయకులు ఇక్కడ బీడీలు చేసుకునే అక్కాచెల్లెళ్ల వద్దకు పోయి బీడీ పెన్షన్‌లో రూ.1600 కేంద్రంలో ఉన్న బీజేపీ సర్కారు ఇస్తుందని చెబుతున్నారు. పూటకో మాట, గంటకో అబద్ధం చెబుతూ ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. పార్టీని ప్రజలు నమ్మకపోవడంతో, పైసలతో ఓట్లు కొనాలని చూస్తున్నారని మండిపడ్డారు. మోటర్లకు మీటర్లు పెట్టి రైతుల చేతుల్లో బిల్లులు పెట్టమంటున్న బీజేపీ ఓటెందుకెయ్యాలన్నారు. కాలిపోయే మోటర్లు కావాలంటే కాంగ్రెస్‌కు, మోటర్లకు మీటర్లు కా వాలంటే బీజేపీకి, లేదు ఉచిత కరెంట్ కావలంటే కారు గుర్తు, మన కేసీఆర్, టీఆర్ఎస్‌కు ఓటేయ్యాలని పిలుపు నిచ్చారు.

దుబ్బాకలో కాషాయ జెండా ఎగరడం ఖాయం

మోటర్లకు కాదు..టిఆర్ఎస్‌కు మీటర్లు యిస్తున్నాం
తప్పుడు ప్రచారం చేస్తున్న టీఆర్ఎస్‌కు సరైన బుద్ధి చెబుతాం
-దుబ్బాక ప్రచారంలో బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్

సిద్దిపేట,అక్టోబర్29(ఆర్ఎన్ఎ): దుబ్బాకలో కాషాయ జెండా ఎగరడం ఖాయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆశాభావం వ్యక్తం చేశారు. మీటర్లు పెట్టేది మోటార్లకు కాదని.. టీఆర్ఎస్‌కని అన్నారు. తప్పుడు ప్రచారం చేస్తున్న టీఆర్ఎస్‌కు సరైన బుద్ధి చెబుతామన్నారు. దుబ్బాక ఉప ఎన్నికలో ప్రజలు బిజెపిని గెలిపించాలని నిర్ణయించుకున్నారని అన్నారు. దుబ్బాక ఉపఎన్నికల నేపథ్యంలో బీజేపీ గురువారం మిరుదొడ్డి మండలం, మోతే గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించింది. ఈ ప్రచారంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, అభ్యర్థి రఘునందన్‌రావు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ..ఎవరెన్ని కుట్రలు చేసినా దుబ్బాక ఉపఎన్నికలో బీజేపీ జెండా ఎగరేసి తీరుతామని స్పష్టం చేశారు. గ్రామాల్లో బీజేపీకి వస్తున్న ఆదరణను చూసి టీఆర్ఎస్‌కు భయం పట్టుకుందని, ప్రజలు, యువకులు స్వచ్ఛందంగా బీజేపీ వైపు కదిలి వస్తుంటే టీఆర్ఎస్ బెదిరిపోతున్నదని అన్నారు. అధికార దాహంతో, అహంకారంతో టీఆర్ఎస్ నాయకులు పోలీసులను బీజేపీ నాయకులు, కార్యకర్తలపైకి ఉసిగొల్పుతున్నారని మండిపడ్డారు. బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు ప్రచారం చేయకుండా అడ్డుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. డిపాజిట్ దక్కదనే భయంతోనే పోలీసులతో దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. డబ్బులు ఎవరి వద్ద ఉన్నాయో, ఎవరు విచ్చలవిడిగా డబ్బు వెదజల్లుతున్నారో దుబ్బాక ప్రజలకు తెలుసని స్పష్టం చేశారు. ప్రజాధనాన్ని దోచుకుంటున్న కల్వకుంట్ల కుటుంబం పోలీసులతో బీజేపీపై దాడులు చేయిస్తున్నదని మండిపడ్డారు. ఉప ఎన్నిక వచ్చే వరకు దుబ్బాక వైపు చూడని హరీశ్‌రావు.. ఇప్పుడు దుబ్బాక బాధ్యత తనదేనని చెప్పడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. నియోజకవర్గానికి రావాల్సిన నిధులు, అభివృద్ధిని సిద్దిపేటకు తరలించుకుపోయిన హరీశ్‌రావును ఇప్పుడు దుబ్బాకకు కాపలాగా ఎలా ఉంచుతారని ప్రశ్నించారు. దుబ్బాక పగ్గాలు హరీశ్‌రావుకు అప్పగించడమంటే ఆత్మగౌరవాన్నీ తాకట్టు పెట్టడమేనన్నారు. ప్రజల పక్షాన నిలబడే నాయకుడినే అసెంబ్లీకి పంపించాలని పిలుపునిచ్చారు. అడుగడుగునా కేసులు పెట్టినా జంకకుండా ప్రజల పక్షాన నిలబడే చైతన్యం కలిగిన నాయకుడినే ప్రజలు కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ చేయించిన సర్వేల్లో కూడా బీజేపీ గెలుపు ఖాయమని తేలిందన్నారు. తమ పీఠం కదులుతుందనే భయంతోనే పోలీసుతో దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. విచ్చలవిడిగా డబ్బు ఖర్చుచేసి, అధికారాన్ని దుర్వినియోగం చేసి బీజేపీని ఓడించాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో సిద్దిపేటనే శాసించిన దుబ్బాక ప్రజలు..సిద్దిపేట వాళ్లకింద ఉండరని హరీశ్‌రావు గ్రహించాలని స్పష్టం చేశారు. దేశంలో రామరాజ్యం నడిస్తే.. తెలంగాణలో రజాకార్ల రాజ్యం నడుస్తోందని రఘునందన్ రావు అన్నారు. దుబ్బాక ఫలితాలు సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు ఆహంకారానికి నాంది కావాలని రఘునందన్‌రావు పిలుపు ఇచ్చారు.

అమెరికాతో భారత్ సైనిక విన్యాసాలు

అధ్యక్ష ఎన్నికల్లో లాభం కోసమే అన్న విమర్శలు
మంచి పరిణామం కాదంటున్న లెఫ్ట్ పార్టీలు

న్యూఢిల్లీ,అక్టోబర్29(ఆర్ఎన్ఎ): అమెరికా ఎన్నికల్లో ప్రవాస భారతీయుల ఓట్లతో లబ్ది పొందేందుకు ట్రంప్ టీమ్ యత్నిస్తోంది. భారతీయుల ఓట్లను పొందుందుకు ఎప్పటి నుంచో యత్నాలు చేస్తోంది. అక్కడ గణనీయంగానే ప్రవాసుల ఓట్లు ఉన్నాయి. ఇదిలావుంటే కరోనా పుణ్యమా అని చైనాను ఆడిపోసుకుంటున్న అమెరికా..ఇటీవలి సరిహద్దు ఘటనల నేపథ్యంలో చైనాకు వ్యతిరేకంగా భారత్‌కు మద్దతు ప్రకటిస్తోంది. చైనాను తిట్టిపోస్తూ భారత్‌ను ఆదుకుంటామని ప్రకటనలు చేస్తోంది. అయితే హెచ్1 వీసాల విసయంలో మాత్రం మొండి వైకరి వీడడం లేదు. అక్కడి ఆందోళనలను పట్టించుకోవడం లేదు. అయినా అమెరికా అధ్యక్ష ఎన్నికల ముందు భారత్‌తో సైనిక పొత్తులకు సై అంటోంది. భౌగోళిక, ప్రాదేశిక సహకారానికి సంబంధించి అమెరికాతో సైనిక పొత్తు (బిఇసిఎ) ఒప్పందాన్ని భారత్ కుదుర్చుకున్న సంగతి తెలిసిందే. అయితే ఇది మంచిది కాదన్న విమర్శలు వస్తున్నాయి. తాజా ఒప్పందంతో భారత్, అమెరికా మధ్య సైనిక పొత్తుకు అవసరమైన మౌలిక ఒప్పందాలన్నీ పూర్తి చేసినట్లయింది. క్వాడ్ భాగస్వాముల మధ్య మలబార్ విన్యాసాలు పేరుతో జరిగే సంయుక్త నావికా విన్యాసాలు నవంబరులో నిర్వహించాలని ఇప్పటికే నిర్ణయించిన నేపథ్యంలో ఇరుదేశాలు ఈ ఒప్పందానికి వచ్చాయి. ఇటీవల లడఖ్‌లో వాస్తవాధీన రేఖ పొడవునా చైనాతో నెలకొన్న ఉద్రిక్తతలను సాకుగా చూపి ఈ ఒప్పందాన్ని సమర్థించుకోవడానికి మోడీ ప్రభుత్వం యత్నించింది. వాస్తవానికి , చైనాతో ప్రతిష్టంభన ఏర్పడడానికి చాలా కాలం ముందు నుంచే ఈ ఒప్పందాలకు సంబంధించిన చర్యలు చేపట్టారని ఆ ప్రకటనలో పేర్కొన్నాయి. కొద్ది సంవత్సరాల క్రితమే లాజిస్టిక్స్ ఎక్స్ఛేంజ్ అగ్రిమెంట్, కమ్యూనికేషన్స్ సెక్యూరిటీ అగ్రిమెంట్‌లను కుదుర్చుకోవడం, క్వాడ్ ఫోరమ్‌ను నవీకరించడం వంటి చర్యలను ఇరు దేశాలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ఒప్పందాలన్నీ మనం అమెరికా ఆయుధాలపై ఆధారపడేలా చేస్తాయి. అమెరికా ఆయుధ వ్యవస్థ సాంకేతికత, వ్యవస్థలన్నీ పూర్తిగా అమెరికా ప్రభుత్వ నియంత్రణ కిందికి వెళ్లిపోతాయి. అయితే ఈ ఒప్పందాలను లెఫ్ట్ పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. అమెరికాతో సైనిక పొత్తు భారత దేశ ప్రయోజనాలకు హానికరమని సిపిఐ(ఎం), సిపిఐ వ్యాఖ్యానించాయి. ఈ నెల 27న ఢిల్లీలో జరిగిన భారత్, అమెరికా రక్షణ, విదేశాంగ మంత్రుల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై ఉభయ కమ్యూనిస్టు పార్టీల నేతలు సీతారాం ఏచూరి, డి రాజా సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల జేశారు. ఆసియాలో అమెరికా భౌగోళిక రాజకీయ వ్యూహంలో భారత్ బంటుగా మారడం మినహా దీని వల్ల మనకు ఒరిగేదేమీ లేదని విమర్శించాయి. తాజా ఒప్పందాల నేపథ్యంలో భారత సాయుధ బలగాలు, అమెరికా సైన్యానికి, దాని వ్యూహాత్మక చర్యలకు కట్టుబడి వుండాల్సి వస్తుందన్నాయి. కమ్యూనికేషన్స్, ఎలక్ట్రానిక్ వ్యవస్థలను అనుసంధానించడం వల్ల భారత వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి పైన, స్వతంత్ర విదేశాంగ విధానంపైన అది తీవ్ర ప్రభావం చూపే ప్రమాదముందని హెచ్చరించాయి. ఈ పర్యవసానాలు జాతీయ ప్రయోజనాలకు ఏమాత్రమూ అనుగుణంగా వుండవని అవి పేర్కొన్నాయి.

సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకోవడానికి ఉన్నత రాజకీయ, దౌత్య స్థాయిల్లో చైనాతో భారత ప్రభుత్వం చర్చలు కొనసాగించవచ్చు. దీనికోసం ఆసియాలో అమెరికా భౌగోళిక రాజకీయ వ్యూహానికి భారత్ తలగ్గాల్సిన అవసరం ఎంత మాత్రమూ లేదని సిపిఎం, సిపిఐ స్పష్టం చేశాయి. దీంతో ఏది సరైనదో కాదో అన్న చర్చ జరుగుతోంది.

పత్తిలో తేమ 12 శాతానికి మించకూడదు : మంత్రి ఎర్రబెల్లి

వరంగల్, అక్టోబర్ 29: వరంగల్ ఎనుమాముల మార్కెట్ లో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పత్తి కొనుగోళ్లను గురువారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడు తూ.. ఉమ్మడి జిల్లాలో నోటిపై చేసిన 22 జిన్నింగ్ మిల్లుల్లో కేంద్రాలు ఏర్పాటు చేసి, ఈ రోజు నుంచి సిసిఐ ద్వారా కొనుగోలు ప్రారంభిస్తున్నామని తెలిపారు. రైతులు సీసీఐ నాణ్యతా ప్రమాణాలతో పత్తిని మార్కెట్‌కు తీసుకురావాలని సూచించారు. పత్తిలో తేమ నిర్ణీత స్థాయిలో 12 శాతానికి మించకుండా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. పత్తిని బాగా ఆరబెట్టి మార్కెట్‌కు తీసుకురావాలని చెప్పారు. ఆఖరు పత్తి వరకు రైతుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలో 7లక్షల 58వేల 560 ఎకరాల విస్తీర్ణంలో పత్తి పండింది. పత్తి దిగుబడి అంచనా 6లక్షల 25వేల 285 మెట్రిక్ టన్నులు అని తెలిపారు. గత ఏడాది సిసిఐ కేంద్రాలు 18 కాగా, ఈ ఏడాది 28 కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. అందుబాటులో 30 జిన్నింగ్ మిల్లులున్నాయి. ఎనుమాములలో 19లక్షల మెట్రిక్ టన్నుల బస్తాలను నిలువ చేసే వీలుంది అని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్, మేయర్ గుండా ప్రకాశ్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ సదానందం, కార్పొరేటర్లు, కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, సిసిఐ, మార్కెట్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ధరణితో పరిపాలనలో నూతన అధ్యాయం: ఇంద్ర

హైదరాబాద్,అక్టోబర్29(ఆర్ఎన్ఎ): ధరణి పోర్టల్ సేవలు అందుబాటులోకి రావడంతో భూ పరిపాలనలో నూతన అధ్యాయం ప్రారంభమైందని దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ ఆలోచనలకు రూపం పోసుకున్న ధరణి పోర్టల్ తో ప్రజల ఆస్తులు కాపాడేందుకు ఎంతో ఉపయోగపడుతుందని మంత్రి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ధరణి పోర్టల్ సేవలతో భూ పంచాయతీలే ఉండవని ఆయన అన్నారు. ప్రజలు దళారుల బారిన పడకుండా పారదర్శకంగా సేవలు అందించేందుకు ప్రభుత్వం ఈ సరికొత్త విధానానికి నాంది పలికిందని తెలిపారు. నూతన రెవెన్యూ చట్టం ద్వారా ప్రజలకు సులభతర సేవలందించే దిశగా టీఆర్ఎస్ ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు.

కవితను అభినందించిన సత్యవతి

హైదరాబాద్,అక్టోబర్29(ఆర్ఎన్ఎ): నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా గెలిచి గురువారం ప్రమాణ స్వీకారం చేసిన కల్వకుంట్ల కవితకు గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి సన్మానించారు. శాసనసమండలి దర్బార్ హాల్‌లో మధ్యాహ్నం 12.45 గంటలకు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి.. ఆమె చేత ప్రమాణం చేయించారు. ఈ నెల 9న జరిగిన నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో 88 శాతం ఓట్లతో కవిత ఘన విజయం సాధించారు. ఈ మేరకు కవితను సత్యవతి అభినందించారు. అలాగే పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు అభినందనలు తెలిపారు.

రైతులను ఆదుకోవడంలో విఫలం

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై
జీవన్ రెడ్డి ఫైర్

హైదరాబాద్,అక్టోబర్29(ఆర్ఎన్ఎ): రైతుల జీవితాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. చెలగాటం ఆడుతున్నాయని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మండిపడ్డారు. ఇప్పటి వరకు పంటనష్టం అంచనా వేయలేదని అన్నారు. తెలంగాణ రైతులు వరదలతో పంటలు కోల్పోయి ఆందోళన చెందుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. మహారాష్ట్ర, ఏపీ ప్రభుత్వాలు కేంద్రంతో సంబంధం లేకుండా ఎకరానికి రూ.10 వేలు పరిహారం ఇస్తామని ప్రకటించాయన్నారు. ప్రభుత్వం కేవలం వెయ్యి కోట్ల పంట నష్టపోయినట్లు.. కేంద్రానికి నివేదిక ఇవ్వడం సిగ్గుచేటని చెప్పారు. తడిసిన, రంగుమారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ధరణి కొత్తదేం కాదని, యూపీఏ అధికారంలో ఉండగానే నిజామాబాద్‌లో ల్యాండ్ రికార్డ్ అప్డేట్ కార్యక్రమం ప్రారంభమైందని జీవన్‌రెడ్డి గుర్తుచేశారు. గతంలో చేపట్టిన కార్యక్రమాలకు కొత్త వాటిగా చేయడం తగదన్నారు. భూసమస్యలను ముందుగా పరిష్కరించాలన్నారు.

ఉత్తరాఖండ్ సిఎంకు ఊరట

-హైకోర్టు ఆదేశాలపై
సుప్రీం స్టే

న్యూఢిల్లీ,అక్టోబర్29(ఆర్ఎన్ఎ): ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి త్రివేంద్రసింగ్ రావత్‌పై హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుపై సుప్రీంకోర్టు స్టే ఇచ్చింది. జార్ఖండ్ గౌ సేవా ఆయోగ్‌కు అధిపతిగా ఒక వ్యక్తిని నియమించడానికి 2016 లో ముఖ్యమంత్రి బంధువులు బ్యాంక్ ఖాతాల్లోకి డబ్బు బదిలీ అయిందని ఇద్దరు జర్నలిస్టులు సీబీఐ దర్యాప్తు కోసం నైనిటాల్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఉత్తరాఖండ్ సీఎంపై నవోదైన ఎఫ్ఐఆర్‌ను దర్యాప్తు చేయాలని జాతీయ దర్యాప్తు సంస్థకు ఉత్తరాఖండ్ హైకోర్టు ఆదేశాలిచ్చింది. మరుసటిరోజే రావత్ న్యాయవాదులు సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో.. సుప్రీంకోర్టు గురువారం ఉత్తరాఖండ్ ఉత్తర్వులను నిలుపుదల చేస్తూ స్టే ఇచ్చింది. సీబీఐతోపాటు ఆరోపణలు చేసిన ఇద్దరు జర్నలిస్టులకు నాలుగు వారాల్లో స్పందించాలని సుప్రీంకోర్టు నోటీసు జారీ చేసింది. అవినీతి ఆరోపణలపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించే ముందు హైకోర్టు తన మాట వినలేదని సుప్రీంకోర్టుకు రావత్ విన్నవించారు. సీఎం త్రివేంద్రసింగ్ రావత్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలపై సీబీఐ విచారణకు హైకోర్టు ఆదేశించడం రాజకీయంగా దుమారం రేపింది. ఈ వ్యవహారంపై విపక్ష కాంగ్రెస్ మండిపడింది. సీఎం రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. సీఎంపై అవినీతి ఆరోపణలు రుజువు కాలేదని అధికార బీజేపీ సమర్థించుకున్నది.

సంక్షేమంలో తెలంగాణ నంబర్ వన్

ఉచిత విద్యుత్, మిషన్ భగీరథలను సుసాధ్యం చేశాం
సంకల్పబలం ఉంటే సాధ్యమని నిరూపించాం
బాలారిష్టాలు ఉన్నా అధిగమించి ముందుకు పోతున్నాం
ధరణి పోర్టల్‌లో ప్రారంభ సభలో సిఎం కెసిఆర్

మేడ్చల్,అక్టోబర్29(ఆర్ఎన్ఎ): సంకల్పం, చిత్తశుద్ధి ఉంటే ఏ సమస్యనైనా పరిష్కరించొచ్చని తెలంగాణ రాష్ట్రంలో నిరూపించామని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. ఐదారు సంవత్సరాల్లోనే సంక్షేమంలో, అభివృద్ధిలో దేశానికి తెలంగాణ మార్గదర్శిగా నిలిచిందని కేసీఆర్ తెలిపారు. సంక్షేమంలో దేశానికే మార్గదర్శిగా ఉన్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లిలో ధరణి పోర్టల్ ప్రారంభించిన సందర్భంగా కేసీఆర్ మాట్లాడారు. తెలంగాణలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత స్వయంగా తానే శాసనసభలో ప్రకటించాను. మిషన్ భగీరథ ద్వారా శాశ్వతంగా మంచినీటి సమస్యను పరిష్కరిస్తామని చెప్పాను. ఆ వాగ్దానాన్ని నెరవేర్చామని తెలిపారు. విజయవంతంగా మిషన్ భగీరథ పథకం అమలవుతోంది. చాలా జటిలమైన సమస్యలను పరిష్కరించామని స్పష్టం చేశారు. కరెంట్ విషయంలో భారతదేశంలోనే తలసరి విద్యుత్ వినియోగంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా ఉందన్నారు. 26 వేల కోట్లు ఖర్చు పెట్టి సబ్‌స్టేషన్, ఇతర వ్యవస్థలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యుత్‌ను 24 గంటల పాటు వ్యవసాయానికి, ఇతర రంగాలకు అందిస్తున్నామని తెలిపారు. గత సంవత్సరం ఎఫ్‌సీఐకి భారతదేశం మొత్తం 45 శాతం ధాన్యం ఇస్తే.. కేవలం తెలంగాణ రాష్ట్రం 55 శాతం ధాన్యం ఇచ్చిందని తెలిపారు. ఇది తాను డబ్బా కొట్టడం లేదు. ఇది స్వయంగా ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రకటించింది అని కేసీఆర్ స్పష్టం చేశారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చెప్పిన లెక్కల ప్రకారం.. 2014లో తలసరి ఆదాయం రూ. ఒక లక్ష 12 వేలు.. ఐదారు సంవత్సరాల్లో తెలంగాణ తలసారి ఆదాయం రూ. 2 లక్షల 28 వేలు. ఇది డబుల్ అయింది. భారతదేశంలో తలసరి ఆదాయంలో ఐదో స్థానంలో ఉన్నాం. ఆర్థిక ప్రగతిని సాధించామని సీఎం స్పష్టం చేశారు. తెలంగాణలో అనేక విషయాల్లో దేశానికే మార్గదర్శకంగా ఉందని అన్నారు. సంకల్పం ఉంటె సాధించలేనిది ఏది లేదని నిరూపించామని అన్నారు. మిషన్ భగీరథ ఎలా సాధ్యం అయ్యిందని అందరూ ఆశ్చర్యపోయారని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ నుంచే 55 శాతం ధాన్యం ఉత్పత్తి అవుతుందని అన్నారు. గతంలో రాష్ట్రంలో కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి అని, ఇప్పుడు తలసరి విద్యుత్ వినియోగంలో దేశంలోనే తెలంగాణ నెంబర్ 1 అని తెలిపారు. వ్యవసాయంతో పాటుగా అన్ని రంగాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. తెలంగాణ రైతుల భూముల సంపూర్ణ రక్షణ కోసమే ధరణి పోర్టల్ ను తీసుకొచ్చినట్లు తెలిపారు. గొప్ప గొప్ప సంస్కరణలు వచ్చినపుడు చిన్న చిన్న సమస్యలు వస్తాయని, ఎదుర్కొని నిలబడినప్పుడు అభివృద్ధి సాధిస్తామని అన్నారు. రాష్ట్రంలో ఇకపై అక్రమ రిజిస్ట్రేషన్లు జరగవని, అరగంట లోపే రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ పూర్తవుతుందని సీఎం కేసీఆర్ అన్నారు.

దేవుని చల్లని చూపుతో... దాతల సహాయంతో...

నేడు పెళ్లి చేసుకుని.... కొత్త జీవితంలోకి అడుగుపెడుతున్న వేళ

-టి ఆర్ కె ట్రస్ట్ రాకతో... పేదింటి ఆడపిల్ల ఇంట్లో ... వెల్లివిరిసిన ఆనందం!
నూతన వధూవరులకు దుబాయ్ నుండి వీడియో కాల్ చేసి ఆశీర్వదించిన-తోట రామ్ కుమార్!

రాజన్న సిరిసిల్లా, అక్టోబర్ 29 (నేటినిజం ప్రతినిధి):రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం హనుమాజీ పేట గ్రామానికి చెందిన అవునూరి ప్రభ అనే పేదింటి ఆడపడుచుకు గురువారం రోజున హనుమాజీపేట గ్రామంలో చందుర్తి మండలం రామన్నపేట గ్రామానికి చెందిన రాజుతో వివాహం జరిగింది. ఈ వివాహానికి టి ఆర్ కె ట్రస్ట్ వర్కింగ్ టీమ్ సభ్యులు పెళ్లి పెద్దలు వ్యవహరించి నూతన వధూవరులకు పెళ్లి బట్టలు, పూలు పండ్లు సమర్పించి ఆడపడుచు లాంచనాలతో వివాహాన్ని ఘనంగా జరిపించారు. అనంతరం టి ఆర్ కే ట్రస్ట్ డైరెక్టర్ మొట్టల మహేష్ కుమార్ మాట్లాడుతూ ముందుగా ప్రభ పెళ్లి కి విచ్చేసిన పెద్దలకు గ్రామస్తులకు ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు, దాతలు మానవతా దృక్పథంతో...చేయి... చేయి కలిపితినే ఏదైనా సాధ్యమవుతుందని మరోసారి నిరూపించారని తెలియజేశారు.

అవునూరి ప్రభ దీన గాథను ట్రస్టుకు తెలియజేసి, సోషల్ మీడియాలో వైరల్ చేసి ప్రభకు సహాయం చేయడానికి హనుమాజీపేట యువకుడు, అక్షర సత్యం టీం సభ్యుడు ప్రశాంత్ కృషి మరువలేనిదన్నారు.

అలాగే నూతన వధూవరులకు ట్రస్ట్ సభ్యులు ఆశీర్వచనాలు అందించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని.. వేముల వాడ రాజన్నను వేడుకుంటున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో టి ఆర్ కె ట్రస్ట్ వర్కింగ్ టీమ్ సభ్యులు, ఎంక్వయిరీ టీమ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంక్షేమ పథకాలు.. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం ప్రచారాస్త్రాలు

సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం
బిహార్‌ను బీద రాష్ట్రంగా మార్చిన ఘనత ఎన్డీఏ..నితీశ్ సర్కార్ దే
బిహార్‌లో జిడిఎస్ఎఫ్ అధికారంలోకి వస్తే తెలంగాణ తరహాలో అభివృద్ధి..
సంక్షేమ ఫలాలు అందిస్తాం ..శాంతి భద్రతలను పటిష్ట పరుస్తాం
బిహార్‌లో వరదల్లో వేలాది ఎకరాల్లో పంటనష్టం జరిగిన పట్టించుకునే నాథుడే లేడు
-ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు.. బిహార్‌లోని అమూర్ అసెంబ్లీ సెగ్మెంట్ ఎన్నికల అనుసంధాన కర్త సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్

రాజన్న సిరిసిల్లా, అక్టోబర్ 29 (నేటినిజం ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు..అభివృద్ధి కార్యక్రమాలు, శాంతి భద్రతల పరిరక్షణ బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ తమ ప్రచారాస్త్రాలుగా మార్చుకుంది. ఆపార్టీ అధినేత బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ రోజు హెలికాప్టర్ లో సుడిగాలి పర్యటన చేస్తూ రోజు 5 బహిరంగ సభల్లో ప్రసంగిస్తున్నారు. సీఎం కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శమని ఎంఐఎం కరీంన